1St Year
Happy Work Anniversary.

RNI : APTEL / 2023 / 89152


షణ్ముఖ
SHANMUKHAVELUGU
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

Good for Health
Best for Readers
THE POWER OF PEN RK

సంపుటి : 2 సంచిక : 265 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ మంగళవారం 02 సెప్టెంబర్ 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 265 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Tuesday 02 September 2025 PAGES : 8 PRICE : 3/-

# రాజకీయ జీవితంలో ఏనాడూ విశ్రాంతి తీసుకోలేదు



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 01)**

రాజకీయ జీవితంలో తాను ఏనాడూ విశ్రాంతి తీసుకోలేదని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. పిల్లలకు బంగారు భవిష్యత్ అందించాలనేదే తన ఆశయమన్నారు. ఎవరైనా పింఛను తీసుకోకున్నా తర్వాతి నెల అందిస్తున్నామని చెప్పారు. అన్నమయ్య జిల్లా రాజంపేట మండలం మునక్కాయలవారిపల్లెలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. దివ్యాంగురాలు సుమిత్రమ్మకు పింఛన్ డబ్బులు అందించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. అభివృద్ధి జరగాలి.. ఆదాయం పెరగాలని చెప్పారు.“ఆర్థిక సంస్కరణలు అమలు చేస్తేనే మార్పులు వస్తాయి. రాయలసీమ ఇక నుంచి రాళ్ల సీమ కాదు. రతనాల సీమ. పేదవాడి జీవితాల్లో వెలుగులు నింపాలనేదే మా లక్ష్యం. సంపద సృష్టించడం చేతనైతే సంక్షేమ పథకాలు అమలు చేయవచ్చు. అప్పులు చేసిన ఏ కుటుంబం కూడా బాగుపడదు. ఆదాయం పెంచుకున్నప్పుడే జీవితాల్లో మార్పు సాధ్యం. రాష్ట్ర విభజన తర్వాత మనకు అనేక కష్టాలు వచ్చాయి. 2014-19 మధ్య దేశంలో ఎక్కడా జరగని అభివృద్ధిని చేసి చూపించాం. కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రజలకు మళ్లీ స్వేచ్ఛ వచ్చింది. మొన్నటి ఎన్నికల్లో ప్రజలు కూడా ఎంతో విజ్ఞత చూపించారు. దేశాభివృద్ధికి ప్రధాని మోదీ అనేక సంస్కరణలు తెస్తున్నారు. దేశాభివృద్ధిలో మన రాష్ట్రం కీలక పాత్ర పోషించాలి.ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా తెలుగువాళ్లు కనిపిస్తారు. ఉన్నత విద్య, ఉపాధి, వ్యాపారాల కోసం విదేశాలకు వెళ్తున్నారు. గత పాలకులు అధికారాన్ని -మిగతా 2లో

# చంద్రబాబు సంస్కరణలే తెలుగు రాష్ట్రాల అభివృద్ధిని పరుగులు పెట్టించాయి: పవన్



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 01)**

భవిష్యత్తును ఊహించి ప్రణాళికాబద్ధంగా దూరదృష్టితో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన దార్శనికుడు ఏపీ సీఎం చంద్రబాబు అని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ముఖ్యమంత్రిగా తొలిసారి ప్రమాణం చేసి నేటికి 30 ఏళ్లు పూర్తయిన సందర్భంగా చంద్రబాబుకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. పాలనాదక్షతతో ఆయన చేపట్టిన కార్యక్రమాలు, సంస్కరణలు తెలుగు రాష్ట్రాల అభివృద్ధిని పరుగులు పెట్టించాయని ప్రశంసించారు. రెండు తెలుగు రాష్ట్రాల అభివృద్ధిలో చంద్రబాబు ముద్ర చిరస్మరణీయమన్నారు. పాలనలో ఎన్ని ప్రతికూలతలు ఎదురైనా వాటిని సవాళ్లుగా స్వీకరించి ముందడుగు వేశారన్నారు. “హైదరాబాద్‌ను ఐటీ రంగానికి కేరాఫ్ అడ్రస్‌గా మార్చిన ఘనత చంద్రబాబుదే. ఆయన ఐటీకి పెద్దపీట వేయడంతోనే తెలుగు రాష్ట్రాల్లో -మిగతా 2లో

# త్వరలో అస్సాం పర్యటన.. మోదీకో ప్రత్యేక బహుమతి

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 01)**

ప్రధాని నరేంద్ర మోదీ సెప్టెంబర్ 8న అస్సాంలో పర్యటించనున్న నేపథ్యంలో అక్కడి స్థానిక నేత కార్మికురాలు పూర్ణిమ బైశ్యా ప్రధాని మోదీ కోసం ప్రత్యేక కానుకను సిద్ధం చేసింది. స్థానిక మీడియా



వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం..నల్బరి జిల్లాకు చెందిన నేత కార్మికురాలు పూర్ణిమ బైశ్యా.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చిత్రపటాన్ని కలిగి ఉన్న ప్రత్యేకమైన చేతితో నేసిన గమూసా ను తయారు చేసింది. వెదురు రెల్లు, కాటన్ దారాలతో సంప్రదాయ అస్సామీ డిజైన్లతో దీనిని నేసినట్లు ఆమె పేర్కొంది. ప్రధాని అస్సాంకు వచ్చినప్పుడు తను స్వయంగా తయారు చేసిన గమూసాను బహుమతిగా ఇచ్చి.. ఆయనపై తనకున్న అభిమానాన్ని చాటుకోవాలను కుంటున్నట్లు తెలిపింది. సంప్రదాయ -మిగతా 2లో

# ఎన్నో సంక్షోభాలను పరిష్కరించిన నేత చంద్రబాబు: మంత్రి గొట్టిపాటి



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 01)**

ముఖ్యమంత్రిగా చంద్రబాబు తొలిసారి బాధ్యతలు చేపట్టి నేటితో 30ఏళ్లు పూర్తి చేసుకోవడం శుభపరిణామమని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. చంద్రబాబు పాలన రెండు తెలుగు రాష్ట్రాలకు స్వర్ణయుగమని పేర్కొన్నారు. 15 ఏళ్ల కాలంలో అనేక సంక్షోభాలను పరిష్కరించిన నేత అని ప్రశంసించారు. ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా హైదరాబాద్‌ను -మిగతా 2లో

# రష్యా చమురు కొనుగోళ్లు నిబంధనల ఉల్లంఘన కాదు తేల్చిచెప్పిన భారత్




**(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,సెప్టెంబర్ 01)**

రష్యా నుంచి చమురు కొనుగోలు చేయడంలో భారత్ ఎలాంటి నిబంధనలు ఉల్లంఘించలేదని కేంద్ర పెట్రోలియం శాఖా మంత్రి హర్దీప్‌సింగ్ పూరి తేల్చిచెప్పారు. ఆయన ది హిందూ పత్రికకు రాసిన వ్యాసంలో సోమవారం ఈ విషయాన్ని వెల్లడించారు. భారత్ అన్ని అంతర్జాతీయ నిబంధనలను పూర్తిగా గౌరవించడం వల్లే చమురు బ్యారెల్ ధర 200 డాలర్లకు చేరకుండా చూసిందని పేర్కొన్నారు. కొందరు విమర్శకులు రష్యా చమురుకు భారత్ లాండ్రోమ్యాట్‌గా మారిందని విమర్శిస్తున్నారని.. అసలు అవి వాస్తవానికి ఏమాత్రం దగ్గరగా లేవని చెప్పారు.

రష్యా నుంచి భారత్ దిగుమతి చేసుకొనే చమురు రేట్లు జీ-7 దేశాలు విధించిన ప్రైస్ క్యాప్‌కు అనుకూలంగా ఉన్నాయని పురి గుర్తు చేశారు. ఈ వ్యూహాన్ని జీ-7 దేశాలు రష్యా ఆదాయాన్ని నియంత్రించడం కోసం అమల్లోకి తీసుకొచ్చిన విషయం తెలిసిందే. ప్రపంచ చమురుధరలను స్థిరకరించే యంత్రాంగంగా భారత్ పని చేస్తోంది. ప్రస్తుతం న్యూఢిల్లీ -మిగతా 2లో

# ఈయూ చీఫ్ విమానానికి ‘జీపీఎస్ జామింగ్’.. రష్యాపై అనుమానాలు



**(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,సెప్టెంబర్ 01)**

యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లెయెన్ ప్రయాణిస్తున్న విమానం జీపీఎస్ నావిగేషన్ జామింగ్‌కు గురైంది. బల్గేరియాలో ల్యాండింగ్‌కు సిద్ధమవుతుండగా.. జీపీఎస్ జామింగ్ తో ఆ విమానాన్ని లక్ష్యంగా చేసుకున్నారని ఈయూ ప్రతినిధి వెల్లడించారు. దీని వెనుక రష్యా హస్తం ఉందేమోనని బల్గేరియన్ అధికారుల నుంచి తమకు సమాచారం అందిందన్నారు. అయితే.. విమానం సురక్షితంగా ల్యాండ్ అయ్యిందని తెలిపారు. పేపర్ మ్యాప్‌లను ఉపయోగించి పైలట్లు విమానాన్ని ల్యాండ్ చేసినట్లు సమాచారం. ఉక్రెయిన్‌పై రష్యా దాడులను ఉర్సులా మొదటినుంచి ఖండిస్తున్నారు. ఆ దేశ అధ్యక్షుడు పుతిన్ ను తీవ్రంగా విమర్శిస్తున్నారు. యుద్ధం నేపథ్యంలో కీవ్‌కు మద్దతుగా నిలవాలని ఐరోపా దేశాలకు పిలుపునిస్తున్నారు. అలాస్కా భేటీ అనంతరం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో సమావేశమైన ఐరోపా నేతల బృందంలో ఉర్సులా ఒకరు. ప్రస్తుతం ఉక్రెయిన్‌కు మద్దతుగా రష్యా తోపాటు దాని మిత్రదేశమైన బెలారస్ సరిహద్దులోని ఈయూ దేశాల్లో నాలుగు రోజుల పర్యటనలో ఉన్నారు. ఇందులో భాగంగా బల్గేరియాకు వెళ్తుండగా జీపీఎస్ జామింగ్ ఘటన చోటుచేసుకుంది. ఉక్రెయిన్ యుద్ధానికి మూలం అదే: తేల్చి చెప్పిన పుతిన్ “విమానం జీపీఎస్ -మిగతా 2లో

# అన్నమయ్య... ఇక అంతేనయ్య!: షర్మిల

## గత వైసీపీ ప్రభుత్వం, ప్రస్తుత కూటమి సర్కారుపై షర్మిల ఫైర్

## అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయి ఐదేళ్లయినా పట్టించుకోలేదని విమర్శలు

## జగన్ రూ.800 కోట్లతో, చంద్రబాబు రూ.340 కోట్లతో హామీలిచ్చి మోసం చేశారని ఆరోపణ

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 01)**



అన్నమయ్య ప్రాజెక్టు పునర్నిర్మాణం విషయంలో గత వైసీపీ ప్రభుత్వం, ప్రస్తుత కూటమి ప్రభుత్వం రెండూ ఘోరంగా విఫలమయ్యాయని ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విమర్శించారు. ప్రాజెక్టు కొట్టుకుపోయి ఐదేళ్లు గడిచినా, 39 మందిని బలిగొన్న ఆ ఘోర విపత్తు బాధితుల జీవితాలు ఇంకా కన్నీళ్లలోనే మగ్గుతున్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. రెండు ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా అన్నమయ్య ప్రాజెక్టు ‘అనాథ ప్రాజెక్టు’గా మారిపోయిందని ఆమె అన్నారు.

“అన్నమయ్య..ఇక అంతేనయ్య. ప్రాజెక్ట్ కొట్టుకు పోయి 5 ఏళ్లు దాటినా పునర్ నిర్మాణానికి దిక్కులేదు. 39 మందిని బలిగొన్న ఘోర విపత్తులో జరిగిన నష్టాన్ని పూడ్చే మనసు ప్రభుత్వాలకు లేదు. 5 ఊళ్లు కొట్టుకుపోతే పునరావాసానికి రూపాయి -మిగతా 2లో

# హిందువంటే రాజకీయాలు చేయడం కాదు బీజేపీపై సిద్ధరామయ్య ఆగ్రహం

## బీజేపీపై తీవ్రస్థాయిలో మండిపడ్డ కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య

## హిందువుగా ఉండటమంటే అబద్ధాలు ప్రచారం చేయడం కాదని స్పష్టీకరణ

## రాజకీయ లబ్ధి కోసమే బీజేపీ ‘ధర్మస్థల చలో’ యాత్ర

## దసరా ఉత్సవాలను కూడా రాజకీయం చేస్తున్నారని విమర్శ



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 01)**

హిందువుగా ఉండటమంటే రాజకీయాలు చేయడం, అసత్య ప్రచారాలు చేయడం కాదని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య బీజేపీపై తీవ్రంగా -మిగతా 2లో

# అధికారిక నివాసం ఖాళీ చేసి.. ఫామ్‌హౌస్‌కు మారిన ధన్‌ఖడ్

**(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,సెప్టెంబర్ 01)**

ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేసిన జగదీప్ ధన్‌ఖడ్ దాదాపు ఆరు వారాల తర్వాత తన అధికారిక నివాసాన్ని ఖాళీ చేశారు. ఈ క్రమంలోనే దక్షిణ దిల్లీలో ఛతర్‌పుర్ ప్రాంతంలోని ఓ



ప్రైవేటు ఫామ్‌హౌస్‌కు మారారు. మాజీ ఉపరాష్ట్రపతిగా ఆయనకు టైప్ అధికారిక నివాసం కేటాయించే వరకు తాత్కాలికంగా అక్కడ ఉంటారని అధికారులు ఓ వార్తాసంస్థకు తెలిపారు. ఆ ఫామ్‌హౌస్ ఐఎన్‌ఎల్‌డీ నేత అభయ్ చౌతాలాకు చెందినదిగా తెలుస్తోంది.

ఆరోగ్య కారణాలు చూపుతూ.. జులై 21న జగదీప్ ధన్‌ఖడ్ ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేశారు. అప్పటినుంచి ప్రజాజీవితానికి -మిగతా 2లో

## ఇంటింటికి తిరిగి పింఛన్లు అందించిన ఎంపీ మాగుంట, ఎమ్మెల్యే దామచర్ల






(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 1)

ఒంగోలు నగరంలోని 33 వ డివిజన్ కొత్తడొంకలో ఎన్ టి ఆర్ సామాజిక భద్రత పింఛన్లను ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత లబ్ధిదారులకు అందజేశారు. లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి వారికి పింఛన్లు అందించారు. అదే సమయంలో వారి బాగోగులను మాగుంట, దామచర్ల అడిగి తెలుసుకున్నారు. కొత్తడొంకలో కొంతమంది స్థానికంగా తాము ఎదుర్కొంటున్న సమస్యలను చెప్పడంతో వెంటనే స్పందించిన దామచర్ల జనార్ధన్ రావు ఆ ప్రాంతానికి వెళ్లారు. మురుగు కాలువ సమస్య గురించి తెలుసుకున్న ఎమ్మెల్యే వంటనే అక్కడే ఉన్న శానిటరీ ఇన్స్పెక్టర్ బాబ్జీని పిలిచి సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. విద్యుత్ తీగల సమస్యల గురించి కొత్త డొంక వాసులు కొంతమంది ఎమ్మెల్యే దామచర్ల దృష్టికి తీసుకురాగా, స్పందించిన ఆయన నగరంలో విద్యుత్ స్థంభాల సమస్యలు ఉన్నచోట వాటిని మార్చునున్నట్లు చెప్పారు. అనంతరం ఎంపీ మాగుంట, ఎమ్మెల్యే దామచర్ల, మేయర్ గంగాడ మీడియాతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నగర కమిషనర్ కోడూరు వెంకటేశ్వరరావు, టీడీపి నగర అధ్యక్షుడు బందారు మదన్, తెలుగు యువత నగర అధ్యక్షుడు కుర్రా అయ్యప్ప, డివిజన్ లోని నాయకులు సచివాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణాపురంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 1)

మండల పరిధిలోని కృష్ణాపురం గ్రామంలో సెప్టెంబర్ 1 తేదీన వృద్ధాప్య, వికలాంగులు , వితంతువులు లకులిఎన్టీఆర్ భరోసా పెన్షన్లి పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ రోజు పండుగ రోజు తమ అవసరాలకు ఎవరి వద్ద చేయి అడగకుండా వారి అవసరాలు వారే తీర్చుకునే విధంగా ప్రతినెలా వృద్ధాప్య, వితంతువులకు రూ.4000, వికలాంగులకు, రూ.6000, శాశ్వత వికలాంగులకు రూ.15 వేలు చొప్పున ప్రతి నెల 1వ తేదీ ఉదయాన్నే మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెన్షన్ డబ్బులు పంపిస్తున్నారన్నారు. అవి అందుకున్న అమితమైన సంతోషం తెలియజేస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకి లబ్ధిదారులందరూ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వం వారు మంజూరు చేసిన వికలాంగుల సర్టిఫికెట్లను వారికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు చక్రవర్తుల విజయ్ కుమార్, కృష్ణాపురం తెలుగుదేశం పార్టీ సర్పంచ్ కుమారుడు వినోద్ కుమార్, స్కూల్ చైర్మన్ కె పోతురాజు, రేషన్ డీలర్ కాకు ప్రసాదు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## రాజకీయ జీవితంలో ఏనాడూ విశ్రాంతి తీసుకోలేదు

స్వార్థ ప్రయోజనాలకు వాడుకున్నారు. వైకాపా హయాంలో అనర్హులు కూడా దివ్యాంగుల పింఛను తీసుకున్నారు. నిజమైన దివ్యాంగులకు మేం న్యాయం చేస్తాం. అనర్హులు పింఛను తీసుకోకుండా ప్రజలే ఆపాలి. గత పాలకులు రాయలసీమలో రక్తం పారించారు. మేం వచ్చాక సాగునీరు పారిస్తున్నాం. ఆడవాళ్లపై అఘాయిత్యాలు చేస్తే అదే వాళ్లకు చివరి రోజు. మహిళల ఆత్మగౌరవం దెబ్బతీస్తే కఠిన చర్యలు తప్పవు.కష్టాల్లో ఉన్న మామిడి రైతులను మేం ఆదుకున్నాం. మామిడికాయలు రోడ్డుపై పోసి వైకాపా నేతలు డ్రామాలు ఆడారు. సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టేముందు పదిసార్లు ఆలోచించాలి. కడప, రాజంపేట మీదుగా కోడూరుకు నీళ్లు తీసుకెళ్తాం. రాజంపేటలో వ్యవసాయం తగ్గింది. ఉద్యానపంటలు, డెయిరీ, పశుసంపద బాగా పెరిగింది." అని చంద్రబాబు అన్నారు.

**వైకాపా ఎమ్మెల్యేలకు చంద్రబాబు సవాల్**

వైకాపా ఎమ్మెల్యలకు సీఎం చంద్రబాబు సవాల్ విసిరారు. ఆ పార్టీ నేతలు మొన్నటివరకు సిద్ధం.. సిద్ధం అని ఎగిరిపడ్డారని, అసెంబ్లీకి వచ్చేందుకు సిద్ధమా.. అభివృద్ధిపై చర్చకు సిద్ధమా? అని అన్నారు. " మొన్న జరిగిన పులివెందుల, ఒంటిమిట్ట ఎన్నికలపై చర్చకు సిద్ధం. వివేకా హత్య, కోడికత్తి డ్రామా, గులకరాయి నాటకాలపై చర్చకు సిద్ధం." అని చంద్రబాబు సవాల్ విసిరారు.

## చంద్రబాబు సంస్కరణలే తెలుగు రాష్ట్రాల అభివృద్ధిని పరుగులు పెట్టించాయి: పవన్

మారుమూల గ్రామాల నుంచి ఐటీ ఉద్యోగులు వచ్చారు. రైతు బజార్ల ఏర్పాటు, డ్వాక్రా సంఘాల స్థాపన, పేదలకు వెలుగు ప్రాజెక్ట్, మీసేవా కేంద్రాలు ఏర్పాటువంటి నూతన ఆవిష్కరణలు ఆయన ముందుచూపును తెలియచేస్తాయి. రాష్ట్ర విభజన అనంతరం క్లిష్ట సమయంలో ఆంధ్రప్రదేశ్ సీఎంగా బాధ్యతలు చేపట్టి.. రాజధాని లేని రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్లేందుకు ప్రణాళికాబద్ధంగా సాగారు. 2024లోనూ మరింత క్లిష్ట పరిస్థితుల్లో పాలన పగ్గాలు తీసుకున్నారు. కఠిన సవాళ్లు ముందున్నా దృఢ చిత్తంతో పాలన వ్యవస్థను ముందుకు తీసుకువెళ్తున్నారు. రాష్ట్రానికి సీఎంగా కేంద్రంతో సత్సంబంధాలు కొనసాగిస్తూ అభివృద్ధి పనులు, వివిధ ప్రాజెక్టులకు నిధులు సాధించడం చంద్రబాబు నాయకత్వ లక్షణాలు తెలియచేస్తాయి. పాలన వ్యవహారాల్లో సాంకేతికతను వినియోగిస్తూ, ప్రజలకు సత్వర సేవలు అందేలా చేస్తున్నారు. దార్శనికత కలిగిన చంద్రబాబు నిర్దేశకత్వంలో మేం ఏపీ అభివృద్ధికి నిబద్ధతతో పని చేస్తున్నాం"అని పవన్ తెలిపారు.

## త్వరలో అస్సాం పర్యటన.. మోదీకో ప్రత్యేక బహుమతి

అస్సామీ వస్త్ర కళపై మక్కువతో తనకు 12 ఏళ్ల వయసు నుంచే పూర్ణిమ బైశ్యా 12 గమూసాను నేస్తోంది. తన ఇంట్లోనే సొంత మగ్గాన్ని నడుపుతూ.. మేఖేలా-చాదర్లు, ధోతీ, ఇతర సంప్రదాయ దుస్తులను ఉత్పత్తి చేస్తోంది. అల్లికలు, కుట్లు వంటి చేతి వృత్తుల్లో కూడా రాణిస్తోంది. గతంలో అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ నల్బరి ప్రాంతాన్ని సందర్శించిన సమయంలోనూ పూర్ణిమ ఆయన చిత్రపటంతో రూపొందించిన గమూసాను సీఎంకు కానుకగా ఇచ్చినట్లు తెలుస్తోంది. అదే సమయంలో ప్రధాని మోదీకి కూడా తన చేతులతో చేసిన గమూసాను అందివ్వాలనే కోరికను వ్యక్తపరిచానని.. త్వరలో ప్రధాని అస్సాంకు వస్తుండడంతో తాను ఎన్నో ఏళ్లుగా కంటున్న కల తీరబోతోందని ఆనందం వ్యక్తం చేసింది.

## ఎన్నో సంక్షోభాలను పరిష్కరించిన నేత చంద్రబాబు: మంత్రి గొట్టిపాటి

ప్రపంచ పటంలో నిలబెట్టి తెలుగు వారికి ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చారని కొనియాడారు.

"నాడు చంద్రబాబు రూపొందించిన విజన్ 2020 కలను సాకారం చేసి చూపించారు. దేశంలో నదుల అనుసంధానానికి ఆయన ఆద్యుడు. విద్యుత్, ఆర్థిక సంస్కరణలతో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి బాటలు వేశారు. ప్రతి కుటుంబం నుంచి ఒక ఐటీ ఉద్యోగి ఉండేలా నాడు యువత భవిష్యత్తుకు బాటలు వేశారు. ప్రతి కుటుంబం నుంచి ఓ పారిశ్రామికవేత్త తయారు కావాలనే లక్ష్యంతో నేడు కృషి చేస్తున్నారు. నవ్యాంధ్ర సీఎంగా స్వర్ణాంధ్ర నిర్మాణానికి విజన్ 2047 లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకెళ్తున్నారు. సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యం ఇస్తూ పేదరిక నిర్మూలనకు శ్రీకారం చుట్టారు. అమరావతి, పోలవరం నిర్మాణం.. విశాఖను ఆర్థిక, ఐటీ రాజధాని, రాయలసీమను పారిశ్రామిక కేంద్రంగా మార్చేందుకు చంద్రబాబు కృషి చేస్తున్నారు" అని గొట్టిపాటి పేర్కొన్నారు.

## రష్యా చమురు కొనుగోళ్లు నిబంధనల ఉల్లంఘన కాదు తేల్చిచెప్పిన భారత్

చమురు దిగుమతుల్లో రష్యా వాటా 37శాతంగా ఉంది. అమెరికా ఆంక్షలకు ఏమాత్రం భయపడకుండా రష్యా నుంచి చమురు కొనుగోళ్లను భారత్ కొనసాగిస్తోంది. మరోవైపు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వాణిజ్య సలహదారు ఇటీవల మాట్లాడుతూ "క్రెమ్లిన్‌కు భారత్ లాండ్రోమ్యాట్ వలే పనిచేస్తోంది. మీకు తెలుసా.. ఓ వర్గం లబ్ధి పొందేందుకు భారత ప్రజలను పణంగా పెడుతోంది. మనం దానిని అడ్డుకోవాలి. అది ఉక్రెయిన్ వాసులను చంపుతోంది. మనం (అమెరికన్లు) చెల్లింపుదారులుగా ఏం చేయాలో అది చేయాలి. అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి అధినేత అయిన మోదీ ఓ గొప్ప నాయకుడు. కానీ, పుతిన్, జిన్‌పింగ్‌తో ఎందుకు అంటకాగుతున్నారో నాకు అర్థం కావడంలేదు" అంటూ పరుష వ్యాఖ్యలు చేశారు.

**మోదీ-పుతిన్ భేటీకి నిమిషాల ముందు స్వరం మార్చిన అమెరికా..!**

అంతకు ముందు అమెరికా ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెస్సెంట్ కూడా భారత్‌లోని సంపన్న కుటుంబాలు మాత్రమే రష్యా చమురుతో లబ్ధిపొందుతున్నాయని అపరిపక్వ వ్యాఖ్యలు చేశారు. ఇదే సమయంలో హర్దీప్‌సింగ్ పురి స్పందన వెలువడటం గమనార్హం.

## ఈయూ చీఫ్ విమానానికి 'జీపీఎస్ జామింగ్'.. రష్యాపై అనుమానాలు

నావిగేషన్ కోసం ఉపయోగించే ఉపగ్రహ సిగ్నల్‌లో అంతరాయం కలిగింది. ప్లోవ్‌దివ్ ఎయిర్‌పోర్టును సమీపించిన వేళ.. జీపీఎస్ సిగ్నల్ నిలిచిపోయింది" అని బల్గేరియా ఓ ప్రకటన విడుదల చేసింది. ఇదిలా ఉండగా.. తమ ప్రాంతాల్లో రష్యా జీపీఎస్ సిగ్నళ్లను జామ్ చేస్తోందని ఐరోపా దేశాలు ఇప్పటికే అనేక సందర్భాల్లో ఆరోపించాయి. పోలండ్, జర్మనీకి చెందిన పరిశోధకుల బృందం గతేడాది జూన్ నుంచి ఆరు నెలల పాటు జీపీఎస్ జామింగ్ వ్యవహారాలను అధ్యయనం చేసి.. దీని వెనుక రష్యా ప్రమేయం ఉందన్న నిర్ధరణకు వచ్చారు.

## అన్నమయ్య... ఇక అంతేనయ్య!: షర్మిల

ఇచ్చింది లేదు. సర్వం కోల్పోయిన నిరాశ్రయులను నేటికి ఆదుకున్నది లేదు. గత ముఖ్యమంత్రి జగన్ గారు రూ.800 కోట్లతో మరమ్మతులు అంటూ హడావిడి చేయడం తప్ప ప్రాజెక్ట్ ను కట్టింది లేదు. పునరుద్ధరణ పేరుతో 3 ఏళ్లు గడిపారే తప్ప... తట్టెడు మట్టి వేయలేదు. బాధిత కుటుంబాలకు ఇళ్లు అందలేదు. చనిపోయిన కుటుంబాలకు ఉద్యోగాలు దక్కలేదు. ఇసుక మాఫియాతో ప్రాజెక్టుకు గండి పడితే అసెంబ్లీ వేదికగా హై లెవెల్ కమిటీలనీ, దర్యాప్తు కొనసాగిస్తామని కాలయాపన తప్ప జగన్ గారు ఉద్ధరించింది శూన్యం.

అధికారంలో వచ్చిన ఏడాదిలో ప్రాజెక్ట్ కడతామని చెప్పి చంద్రబాబు గారు చేస్తుంది కూడా మోసమే. రాజంపేటకు రెండుసార్లు వచ్చిపోయారు కానీ, ప్రాజెక్ట్ పనులకు మోక్షం లేదు. రూ.340 కోట్లతో మరమ్మతులు అని చెప్పి రూపాయి కూడా ఇవ్వలేదు. డ్యామ్ నిర్మాణం కోసం సర్వేల పేరుతో బాబు గారు సైతం కాలయాపన చేస్తున్నారు. రాజంపేట వేదికగా మళ్లీ మాయమాటలు చెప్పారు తప్పిస్తే ప్రాజెక్ట్ నిర్మాణంపై దిశా - నిర్దేశం లేకపోవడం శోచనీయం.

కాంగ్రెస్ పార్టీ పక్షాన కూటమిప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. అన్నమయ్య కన్నీటి వ్యధకు శాశ్వత పరిష్కారం చూపాలి. గత 5 ఏళ్లుగా నీటి నిల్వ లేక 30 వేల ఎకరాలకు సాగునీరు పారడం లేదు. లక్షమందికి త్రాగునీరు అందడం లేదు. వెంటనే పూర్తి స్థాయి నిధులు కేటాయించి అన్నమయ్య ప్రాజెక్ట్ ను పూర్తి చేయాలని, డ్యామ్ ప్రమాదంలో సర్వం కోల్పోయిన కుటుంబాలకు హామీల మేరకు పూర్తి స్థాయి జరగాలని డిమాండ్ చేస్తున్నాం" అని షర్మిల స్పష్టం చేశారు.

## హిందువంటే రాజకీయాలు చేయడం కాదు బీజేపీపై సిద్ధరామయ్య ఆగ్రహం

విరుచుకుపడ్డారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను చూడలేని బీజేపీకి అబద్ధాలు చెప్పడం తప్ప మరేమీ తెలియదని ఆయన విమర్శించారు. మైసూరు జిల్లా వరుణ నియోజకవర్గంలోని తన స్వగ్రామమైన సిద్ధరామనహుండిలో 'పీఎం శ్రీ కర్ణాటక పబ్లిక్ స్కూల్' నూతన భవనాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.ప్రపంచ ప్రఖ్యాత మైసూరు దసరా ఉత్సవాలను బీజేపీ రాజకీయం చేస్తోందని సిద్ధరామయ్య ఆరోపించారు. "నేను కూడా హిందువునే. మా ఊరిలో రాముడి గుడి కట్టించాం. హిందుత్వంతో హిందువులంతా ఏకమవుతారని బీజేపీ అనుకుంటోంది. కానీ, మనిషికి మానవత్వం ముఖ్యం. దసరా విషయంలో కూడా బీజేపీ అబద్ధాలతో రాజకీయాలు చేస్తోంది" అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.రాజకీయ లబ్ధి పొందాలనే దురుద్దేశంతోనే బీజేపీ 'ధర్మస్థల ఛలో' యాత్ర చేపట్టిందని, దానివల్ల వారికి ఎలాంటి ప్రయోజనం ఉండదని ఆయన వ్యాఖ్యానించారు. "మేము సిట్ వేసినప్పుడు వ్యతిరేకించని బీజేపీ, ఇప్పుడు దానివల్ల ఏమీ రాదని తెలిసి వ్యతిరేకిస్తోంది. ఇది వారి ద్వంద్వ వైఖరికి నిదర్శనం" అని సిద్ధరామయ్య అన్నారు. ఈ ఏడాది దసరా ఉత్సవాల ప్రారంభోత్సవంపై నెలకొన్న వివాదంపై ఆయన స్పందిస్తూ, "ప్రతిష్ఠాత్మక బుకర్ ప్రైజ్ గెలుచుకున్న రచయిత్రి భాను ముస్తాక్‌ను గౌరవించాలనే ఉద్దేశంతోనే ఆమెను ఉత్సవాలకు ఆహ్వానించాం. మన దేశం నుంచి ఈ అవార్డు ఎంతమందికి వచ్చింది? బీజేపీ రాజకీయాలు చారిత్రక దసరా ఉత్సవాలపై ఎలాంటి ప్రభావం చూపలేవు" అని ఆయన స్పష్టం చేశారు. దసరా ఒక మతానికి సంబంధించిన పండుగ కాదని, అది రాష్ట్ర పండుగ అని ముఖ్యమంత్రి తేల్చి చెప్పారు. "చాముండి కొండ హిందువుల పుణ్యక్షేత్రం కావచ్చు, కానీ దసరా హిందువులు, ముస్లింలు, క్రైస్తవులు, బౌద్ధులు.. ఇలా అందరూ కలిసి జరుపుకునే పండుగ" అని ఆయన వివరించారు. అంతకుముందు, పాఠశాల భవనాన్ని ప్రారంభిస్తూ తన చిన్ననాటి రోజులను గుర్తుచేసుకున్న ఆయన, "నా ఊరి రుణం తీర్చుకోవాల్సిన బాధ్యత నాపై ఎప్పుడూ ఉంటుంది" అని భావోద్వేగంగా అన్నారు.

## అధికారిక నివాసం ఖాళీ చేసి.. ఫామ్‌హౌస్‌కు మారిన ధన్‌ఖడ్

దూరంగా ఉంటున్నారు. ఆయన ఇప్పటివరకు పార్లమెంట్ హౌస్ సమీపంలోని ఉపరాష్ట్రపతి భవనంలో ఉన్నారు. ప్రస్తుతం ఆయన తన సమయాన్ని కుటుంబ సభ్యులతో గడుపుతున్నారని, టేబుల్ టెన్నిస్ ఆడుతున్నారని, యోగా సాధన చేస్తున్నారని ధన్‌ఖడ్ సన్నిహిత వర్గాలు తెలిపాయి. ఇటీవల ఆయన మాజీ ఎమ్మెల్యే పింఛనుకు దరఖాస్తు చేసుకున్న విషయం తెలిసిందే.

**ఈసీ, పార్టీల మధ్య విభేదాలు దురదృష్టకరం: సుప్రీం కోర్టు**

ధనఖడ్ గతంలో రాజస్థాన్ అసెంబ్లీకి ఎన్నికయ్యారు. 1993 ఎన్నికల్లో కిషన్‌గఢ్ నుంచి కాంగ్రెస్ తరఫున విజయం సాధించారు. ఆ సమయంలో రూల్స్ కమిటికీ సభ్యుడిగానూ పనిచేశారు. నిబంధనల ప్రకారం.. రాజస్థాన్ మాజీ ఎమ్మెల్యేలు రూ.35వేల పింఛనుకు అర్హులు. వయసు ఆధారంగా ఆ మొత్తంలో పెంపు ఉంటుంది. 70 ఏళ్లు దాటిన మాజీ సభ్యుడికి 20 శాతం, 80 ఏళ్లు దాటితే 30 శాతం అదనపు పింఛను అందుతుంది. దీంతో 74 ఏళ్ల ధన్‌ఖడ్‌కు రూ.42 వేలవరకు పింఛను లభించనుంది.

## బంగారు కుటుంబాలు ఆర్థికంగా ఎదగడమే లక్ష్యం

### జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి




(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, సెప్టెంబర్ 1)

బంగారు కుటుంబాలు ఆర్థికంగా ఎదగడమే లక్ష్యమని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. బాపట్ల మండలం ఈతేరు గ్రామంలో 15 బంగారు కుటుంబాలకు పంపిణీ చేసిన గేదెలను కలెక్టర్ సోమవారం పరిశీలించారు. పి4 అమలులో భాగంగా ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక చేయూతను బంగారు కుటుంబాలు అందిపుచ్చు కోవాలని కలెక్టర్ చెప్పారు. ఈతేరు గ్రామంలో 150 బంగారు కుటుంబాలను గుర్తించామన్నారు. అందులో ఎస్టీలు 12 కుటుంబాలు కాగా, 115 ఎస్సీ కుటుంబాలు ఉన్నాయని, మిగిలినవి ఇతర సామాజిక వర్గానికి చెందినవారు ఉన్నట్లు చెప్పారు. నిరుపేదలైన బంగారు కుటుంబాలను ఆదుకోవడానికి ప్రభుత్వం పి 4 విధానాన్ని పక్కాగా అమలు చేస్తుందన్నారు. అందులో భాగంగా ఆ గ్రామంల్లో ప్రాథమికంగా 15 కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించామన్నారు. ఆయా పథకాలకు లబ్దిదారులను అనుసంధానించ్చామన్నారు. ఒక్కొక్క కుటుంబానికి రూ.50 వేల నుంచి రెండు లక్షల వరకు గరిష్టంగా రుణ సదుపాయం కల్పించామన్నారు. గేదెలు, చేపల వ్యాపారం, కిరాణా, ఫోటో స్టూడియో, బట్టల వ్యాపారం వ్యవసాయ రంగానికి సరిపడా రుణమిచ్చామన్నారు. మొత్తంగా రూ.15.30 లక్షలతో శాశ్వత జీవనోపాధి కల్పించామన్నారు. అవకాశాలను సద్వినియోగం చేసుకుని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఏ పీడీ శ్రీనివాసరావు, ఆర్డీవో గ్లోరియా, తహసిల్దార్ సలీమా, తదితరులు పాల్గొన్నారు.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం



## కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఉడా ఛైర్మన్ షేక్ రియాజ్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 1)

ప్రకాశం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియాని సోమవారం ఆమె కార్యాలయంలో ఒంగోలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మన్ షేక్ రియాజ్, కనిగిరి నియోజకవర్గ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్, దరిశి నియోజకవర్గ జనసేన నాయకులు వరికూటి నాగరాజులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు పలు విషయాలు చర్చించారు.

# ప్రతి ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థికి ఉచిత సైకిల్

### అద్దంకిలో నేటికి 3 వేలకు పైగా ఉచిత సైకిళ్లు పంపిణీ
### కార్పొరేట్ విద్యార్థులకు ధీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు రాణించాలి
### ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



(షణ్ముఖ వెలుగు, అద్దంకి, సెప్టెంబర్ 1)

అద్దంకి నియోజకవర్గం లోని ప్రతి హైస్కూల్ విద్యార్థికి ఉచితంగా సైకిల్ అందజేస్తామని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. ఇప్పటి వరకు నియోజకవర్గంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో సుమారు 3 వేలకు పైగా సైకిళ్లు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. సోమవారం జే.పంగలూరు లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 316 మంది విద్యార్థులకు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఉచితంగా సైకిళ్లను అందజేశారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటి వరకు విద్యార్థులకు సైకిళ్ల పంపిణీని అసిస్ట్, మేఘా లాంటి వివిధ సంస్థల సీఎస్ఆర్ నిధులతో నిర్విరామంగా కొనసాగిస్తున్నట్లు స్పష్టం చేశారు. సైకిళ్ల పంపిణీ కార్యక్రమం కోసం ముందుకొచ్చి సాయం అందిస్తున్న ప్రతీ సంస్థను మంత్రి గొట్టిపాటి రవి కుమార్ అభినందించారు. విద్యార్థులకు కావాల్సిన మౌలిక సదుపాయాలను అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు కూడా కార్పొరేట్ విద్యార్థులకు ధీటుగా రాణించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. గతంలో మాదిరిగా కాకుండా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఎలాంటి రాజకీయ రంగులు, గుర్తులు లేకుండా యూనిఫారంలు అందజేశామని మంత్రి గొట్టిపాటి గుర్తు చేశారు. అనంతరం విద్యోన్నతి ఫౌండేషన్ ఒంగోలు వారి సహకారంతో రూ.3 లక్షల ఉపకార వేతనాలను 30 మంది పంపిణీ చేశారు.




**పింఛన్లు పంపిణీ చేసిన మంత్రి గొట్టిపాటి**

జే పంగులూరు గ్రామంలో సోమవారం నాడు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు. ఇంటింటికీ తిరిగి (తరువాయి 4లో...)

### పొదుపు మహిళలను
# లక్షాధికారులను చేయడమే లక్ష్యం
### జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, సెప్టెంబర్ 1)

పొదుపు మహిళలను లక్షాధికారులను చేయడమే లక్ష్యమని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. డిఆర్‌డిఏ ద్వారా పాడి గేదెల పెంపకం యూనిట్ల అమలు తీరుపై సోమవారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆయన సమీక్ష నిర్వహించారు. పొదుపు మహిళలకు పాడి గేదెలు ఇవ్వడం ద్వారా పాల ఉత్పత్తి పెరిగి, ఆర్థిక అభివృద్ధిలోకి పయనిస్తారని కలెక్టర్ చెప్పారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 70 వేల కుటుంబాలకు జీవనోపాధి కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. 16వేల పొదుపు సంఘాలకు గేదెలు, మేకలు, గొర్రెల యూనిట్లు స్థాపించాలన్నారు. మిగిలిన వారికి పౌల్ట్రీ, గడ్డి నాటడం వంటి తదితరమైన యూనిట్లు మంజూరు చేయాలన్నారు. డ్వాక్రా మహిళలు స్వయం ఉపాధితో లక్షాధికారులను చేయాలని ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. వీటిల్లో ప్రధానంగా 12,500 గేదెల పెంపకం యూనిట్లు స్థాపించాలన్నారు. ఈ యూనిట్‌లను స్థాపించడానికి సామాజిక పెట్టుబడి నిధి, శ్రీనిధి, ఉన్నతి పథకం, బ్యాంకు లింకేజీ ద్వారా రుణ సదపాయం కల్పించాలన్నారు. శ్రీనిధి కింద ఇప్పటికే రూ.260 కోట్ల రుణాలు జిల్లాకు కేటాయించినట్లు వివరించారు. ఇప్పటివరకు 72 గేదెల యూనిట్లను లబ్ధిదారులకు అందించామన్నారు. అలాగే 25 అరకు కాఫీ సెంటర్లు జిల్లాలో ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు రూపొందించాలన్నారు. మండల సమాఖ్య ద్వారా ప్రతిరోజు రెండు పర్యాయాలు సమీక్షలు నిర్వహించాలన్నారు. అద్దంకి నియోజకవర్గంలో 2,500 గేదెల యూనిట్లు, పర్చూరులో మూడువేల యూనిట్లు, చీరాలలో ఒక వెయ్యి యూనిట్లు, బాపట్లలో 1500, రేపల్లెలో 2000, వేమూరులో 2500 యూనిట్లు సమర్పించాలని లక్ష్యంతో ముందుకు (తరువాయి 4లో...)

# అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నాం

### రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి





(షణ్ముఖ వెలుగు, మద్రిపూడి, సెప్టెంబర్ 1)

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి అన్నారు. సోమవారం మండలంలోని పొన్నూరులో ఎన్టీఆర్ భరోసా ఫించన్ల పంపిణీలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరిగి లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. అనంతరం నిర్వహించిన సభలో మంత్రి మాట్లాడుతూ పింఛన్లు తొలగిస్తున్నారంటూ కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. అర్హులైన ఏ ఒక్కరి పింఛనూ ప్రభుత్వం తొలగించడం లేదని ఆయన స్పష్టం చేశారు. అర్హులైన అందరికీ రాజకీయాలకతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. ప్రతి నెల ఒకటవ తేదీనే రాష్ట్రంలో 63 లక్షల మందికి రూ.27,29.66 కోట్లు విలువైన పింఛన్లు ఇస్తున్నామని చెప్పారు. అన్నదాత సుఖీభవ, దీపం, స్త్రీ శక్తి పథకాలు అమలు చేస్తున్నామని, ఇంట్లో ఎంతమంది విద్యార్థులు ఉన్నా తల్లికి వందనం ఇచ్చామని తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసం పనిచేస్తున్నదని పునరుద్ఘాటించారు. చంద్రబాబు నాయుడు తొలిసారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసి నేటికి సరిగ్గా 30 ఏళ్లు పూర్తయిందని, ఇది చారిత్రాత్మక రోజు అని మంత్రి వ్యాఖ్యానించారు. 30 ఏళ్లలో ఎన్నో పాలనా సంస్కరణలు తెచ్చి పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి చంద్రబాబు కృషి చేశారని ఆయన కొనియాడారు. ఈ 30 ఏళ్లలో చంద్రబాబు నాయుడు వేసిన ప్రతి అడుగు, తీసుకున్న ప్రతి నిర్ణయం రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసమేనని మంత్రి తెలిపారు. అమరావతి, పోలవరం నిర్మిస్తున్నారు. రాష్ట్రంలో ఐటీ విప్లవానికి నాంది పలికి పేద రైతు బిడ్డల్ని విదేశాలకు పంపిన ఘనత చంద్రబాబు నాయుడుదే. నాటి జన్మభూమి కార్యక్రమం నుంచి నేటి పి4 వరకు చంద్రబాబు నాయుడు ఏ కార్యక్రమం తెచ్చినా పేద ప్రజల అభ్యున్నతికి కోసమే. ఎస్సీ, ఎస్టీల అభివృద్ధి కోసం చంద్రబాబు నాయుడు అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చారు. చంద్రబాబు లాంటి విజనరీ నాయకుడు దొరకడం తెలుగు ప్రజల అదృష్టం అని మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు.

(తరువాయి 4లో...)

# బాధితులకు తక్షణమే పరిహారం ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలి

రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 1)

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు సత్వరం పరిష్కారం అయ్యేలా దృష్టి సారించడంతో పాటు, బాధితులకు తక్షణమే పరిహారం ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం ఒంగోలు కలెక్టరేట్ లో జరిగిన డిస్ట్రిక్ట్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, జిల్లా కలెక్టర్ శ్రీమతి ఏ తమీమ్ అన్సారియా, పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఒంగోలు, మార్కాపురం, గిద్దలూరు, కనిగిరి, సంతనూతలపాడు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన రావు, కందుల నారాయణరెడ్డి, ముత్తుముల అశోక్‌రెడ్డి, డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, బిఎన్ విజయకుమార్, జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్, డిస్ట్రిక్ట్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులతో కలసి పాల్గొని జిల్లాలో నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించి బాధితులకు మంజూరు చేయాల్సిన కాంపెన్సేషన్, భూ పరిహారం, ఉద్యోగ నియామకాలు తదితర అంశాలపై క్షుణ్ణంగా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ ఎస్.సి, ఎస్‌టిల అభివృద్ధి, సంక్షేమంతో పాటు వారి సమస్యలపై (తరువాయి 4లో...)





## 10 మందికి సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కందుల సతీమణి కందుల వసంతలక్ష్మి






(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 1)

సోమవారం మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సతీమణి కందుల వసంతలక్ష్మి మండలంలోని పది మందికి సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. అనారోగ్యంతో హాస్పిటల్‌లో చేరి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న వారికి ఆమె స్వయంగా వారి ఇండ్లకు వెళ్లి సీఎం సహాయనిధి చెక్కులు అందించారు. చెక్కులు అందుకున్న వారిలో మండలంలోని మారం వెంకట నాగ అమరేంద్ర రెడ్డి (గొల్లపల్లి)కి రూ.5,00,000, పేరం చిన్న పాపిరెడ్డి (కుంచేపల్లి)కి రూ.68,195, బాదం వెంకట మానస (కుంచెపల్లి)కి రూ.27,841, నలమోలు రత్తమ్మ (గోగినేని వారి పాలెం)కి రూ.45,000, గుంటూరు వెంకటేశ్వర్లు (ఉప్పలపాడు) కి రూ.68,841, బల్లిపల్లి ఏడుకొండలు (ఏలూరు)కి రూ.32,000, ధర్నాసి ముసలయ్య (ఏలూరు)కి రూ.19,000, సూరెడ్డి ఆంజనేయులు (మల్లవరం)కి రూ.20,000, ఎనిమిరెడ్డి అఖిల (ఆముదాలపల్లి)కి రూ.28,810, కొనతం సుబ్బులు (ఉప్పలపాడు) కి రూ.52,000 వెరసి మొత్తం రూ.8,61,687 ల చెక్కులను వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో పొదిలి ఏఎంసి ఛైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమాంసా, పొదిలి ఏఎంసి డైరక్టర్ సోమిశెట్టి శ్రీదేవి, మాదాలవారిపాలెం సొసైటీ ప్రెసిడెంట్ యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి ఆవులూరి యలమంద, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ భాష, టిడిపి పట్టణ అధ్యక్షులు ముల్లా ఖుద్దూస్, దోర్నాల అంజిరెడ్డి, సోమయ్య, శివాలయం ప్రతిపాదిత ఛైర్మన్ ఒగ్గు వెంకటరామయ్య, ఇతర టిడిపి నాయకులు, కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ

**టీఎన్‌టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోగినేని రామారావు**



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 1)

ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు ఆదేశానుసారం 35వ డివిజన్ నందు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమన్ని టిఎన్‌టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోగినేని రామారావు నిర్వహించారు. ఈ సందర్భంగా పెన్షన్ లబ్ధిదారులు మాట్లాడుతూ డబ్బులతో సమాజంలో గౌరవంగా బ్రతుకుతున్నామని, అలాగే మందులకు, తమ అవసరాలకు ఇబ్బంది లేకుండా ఉంటుందని పెన్షన్ లబ్ధిదారులు ఆనందం వ్యక్తపరిచారు. అలాగే నారా చంద్రబాబు నాయుడుకి ఈ కూటమి ప్రభుత్వానికి అండగా ఉంటామని పెన్షన్ లబ్ధిదారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎడ్యుకేషన్ డిజిటల్ అసిస్టెంట్ సింగమనేని భాగ్యలక్ష్మి, సచివాలయం సిబ్బంది, డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

# బాధితులకు తక్షణమే పరిహారం ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలి



రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు సత్వరం పరిష్కారం అయ్యేలా దృష్టి సారించడంతో పాటు, బాధితులకు తక్షణమే పరిహారం ఇచ్చేందుకు రెవెన్యూ, పోలీసు అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కేసులపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించి బాధిత కుటుంబాలకు భూ పరిహారం, కారుణ్య నియామకాల ప్రక్రియ పూర్తి చేయాలని మంత్రి, రెవిన్యూ అధికారులను ఆదేశించారు. 2023 నుండి నమోదైన కేసుల వారీగా మంత్రి సమీక్షిస్తూ, బాధితులకు న్యాయం చేయడంలో ఎక్కడా రాజీ పడరాదన్నారు. విచారణ, పోలీసుల దర్యాప్తులో వేగం పెంచాలని న్యాయబద్ధంగా పరిష్కార మార్గం చూపాలన్నారు. ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించేలా క్షేత్ర స్థాయిలో పౌరహక్కుల దినోత్సవాన్ని విస్తృతంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఎస్.సి., ఎస్.టి గ్రామాల్లో స్మశాన వాటిక ఏర్పాటు, స్మశాన వాటికల ఆధునీకరణకు అవసరమైన మేరకు ప్రతిపాదనలు పంపాలన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించి కేసుల ఫైలింగ్, ఏ దశలో ఉన్నాయి, నష్టపరిహారం చెల్లింపు తదితర వివరాలు సమగ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని మంత్రి పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ జిల్లాలో నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించి బాధితులకు సకాలంలో పరిహారం చెల్లించినప్పుడే వారికి న్యాయం చేకూర్చినట్లు అవుతుందని, అందుకు రెవెన్యూ, పోలీసు శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. కమిటీ సభ్యులు సమావేశంలో ప్రస్తావించిన అంశాలను ప్రత్యేక దృష్టి సారించి సత్వరం పరిష్కరించేలా అధికారులు శ్రద్ధ చూపాలన్నారు. జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు మేలు జరిగేలా దర్యాప్తులో జాప్యం లేకుండా పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. బాధిత కుటుంబాలకు పరిహారం చెల్లింపులలో ఆలసత్వం ఉండకుండా పోలీసు శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందన్నారు. కమిటీ అనధికార సభ్యులు పల్లె మనీందర్ దేవ్, మొలతోటి గురవయ్య, పోన్నర్సు సునీత, యనమద్ని వెంకటేశ్వర్లు, కత్తి అన్నోజీ రావు, షేక్ వలీ సాహెబ్, గంగవరపు సాంసందీర్, అచ్చిబి గారి షేక్ మొహమ్మద్ ఖాశీం, తదితరులు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ కచ్చితంగా అన్నీ శాఖల్లో అమలు చేయడంతో పాటు ఎస్సీ, ఎస్టీ గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని, అలాగే అవసరమైన గ్రామాల్లో స్మశాన వాటికల ఏర్పాటు, ఎర్రగొండపాలెం పరిధిలో కేంద్ర ప్రభుత్వ ప్రభుత్వం జన్‌మన్ పథకం కింద మంజూరు చేసిన ఇళ్ళ నిర్మాణాలకు సంబంధించి ప్రభుత్వమే నిర్మించి ఇవ్వడం గానీ లేదా యూనిట్ కాస్ట్ పెంచడం చేయాలని కమిటీ దృష్టికి తీసుకు వచ్చారు. అలాగే కమిటీ సభ్యులు పలు సమస్యలను జిల్లా అధికారుల దృష్టికి తీసుకొచ్చి వాటిని పరిష్కరించాలని కోరారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ, మార్కాపురం సబ్ కలెక్టర్ సహదీత్ వెంకట త్రివినాగ్, జిల్లా రెవిన్యూ అధికారి చిన ఓబులేసు, సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు లక్ష్మా నాయక్, జిల్లా పరిషత్ సిఈఓ చిరంజీవి, డిఆర్డిఏ పిడి నారాయణ, డిటిడబ్ల్యూఓ వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థికి ఉచిత సైకిల్






లబ్ధిదారులకు ఫించన్లను మంత్రి అందజేశారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పింఛన్లను పెంచినట్లు మంత్రి గొట్టిపాటి చెప్పారు. తొలి సంతకం పింఛన్ల పెంపు మీద పెట్టినట్లు గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన తరువాత సీఎం చంద్రబాబు నాయుడు అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను గ్రామస్తులకు మంత్రి వివరించారు. అనంతరం జే.పంగలూరు మండలాలకు చెందిన 41 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఇప్పటి వరకు 1027 మందికి సీఎంఆర్ఎఫ్, 132 మందికి ఎల్ఓసీలను పంపిణీ చేసినట్లు మంత్రి గొట్టిపాటి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నేతలు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నాం



**అన్ని విధాలుగా పన్నూరు అభివృద్ధి :** పన్నూరు గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. గ్రామంలోని బిసి, ఎస్సి కాలనీ ప్రజలు దూరంగా ఉన్న కులాయి నుంచి మంచి నీళ్లు తెచ్చుకుంటున్నామని మంత్రి దృష్టికి తీసుకురాగా, తాగునీటి సమస్య పరిష్కారానికి తక్షణమే ఆయా కాలనీలలో నాలుగు వాటర్ ట్యాంకులను ఏర్పాటు చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. గ్రామంలో అవసరమైన సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి నారాయణ, ఆర్డిఓ కేశవర్ధన్‌రెడ్డి, ఎంపీడీవో జగదీష్, తహసీల్దార్ జనార్ధన్, ఇతర శాఖల అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



# పొదుపు మహిళలను లక్షాధికారులను చేయడమే లక్ష్యం



వెళ్తున్నామన్నారు. ప్రతిరోజు మండల స్థాయిలో నాలుగు గేదెల యూనిట్లు మంజూరు చేస్తే లక్ష్యం త్వరగా చేరుకోగలమన్నారు. డిసెంబర్ నెల చివరి నాటికి లక్ష్యాలు పూర్తి చేయాలన్నారు. క్షేత్ర, గ్రామ, మండల స్థాయి వెలుగు సిబ్బంది చిత్త శుద్ధితో పనిచేయాలని ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవడానికి కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో డి ఆర్ డి ఏ పీడీ శ్రీనివాసరావు, పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ వేణుగోపాల్, ఎల్‌డిఎం శివకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలను నాణ్యతతో పరిష్కరించే దిశగా అధికారులు బాధ్యతతో పనిచేయాలి

## జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి





(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, సెప్టెంబర్ 1)

ప్రజల సమస్యలను నాణ్యతతో పరిష్కరించే దిశగా అధికారులు బాధ్యతతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి పాల్గొన్నారు. ప్రజా సమస్యల వినతి పత్రాలను వారు స్వయంగా స్వీకరించి, కొన్నింటికి తక్షణమే పరిష్కార మార్గం చూపించారు. కొన్నింటిని సంబంధిత శాఖ అధికారులకు అందించి ప్రతి వినతిని నాణ్యతతో తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు. పి జి ఆర్ ఎస్ లో వచ్చే ప్రతి సమస్యలను పరిష్కరించాలని ఆయన అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నాణ్యత చూపని అధికారులపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అధికారులను హెచ్చరించారు. వార్తాపత్రికలలో ప్రచురితమైన ప్రతికూల వార్తలపై జిల్లా కలెక్టర్ స్పందించి ఆయా శాఖలకు సంబంధించిన అధికారులను ఆయన ప్రశ్నించారు. అధికారులు ఆయా వార్తల పై జిల్లా కలెక్టర్ కు వివరణ ఇచ్చారు. ప్రతి గురువారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వివిధ శాఖలకు సంబంధించిన వివిధ ప్రభుత్వ పనులపై ఐవిఆర్ఎస్ ద్వారా సేకరించిన ప్రజాభిప్రాయ సేకరణ పై వీక్షణ సమావేశం నిర్వహిస్తారని, అందుకు సంబంధించి సంబంధిత అధికారులందరూ నివేదికలతో వీక్షణ సమావేశమునకు హాజరు కావాలని ఆయన అన్నారు. ప్రజాభిప్రాయ సేకరణలో సంతృప్తి కింద జిల్లాను ప్రథమ స్థానంలో ఉంచే విధంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి అధికారులను ఆదేశించారు. గ్రామ, మండల, జిల్లా స్థాయిలో ఇంటి వద్ద సేకరించిన చెత్తను డంపింగ్ యార్డులకు పంపకుండా వాటిని తగలబెట్టి పర్యావరణాన్ని కాలుష్యం చేస్తున్నారని ఆయన అన్నారు. సేకరించిన తడి, పొడి చెత్త లను డంపింగ్ యార్డ్ లో మాత్రమే ఉంచాలని, వాటిని ఎప్పటికప్పుడు జిందాల్కు తరలించాలని ఆయన అన్నారు. చెత్తను రోడ్లకు ఇరువైపులా వేయటం, కాల్వలలో, కుంటల్లో పడవేయడం, తగులబెట్టడం వంటివి చేస్తున్న గ్రామ, మండల, జిల్లా స్థాయి అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అధికారులను హెచ్చరించారు. జిల్లాలో కౌలు రైతులకు సిసిఆర్సి కార్డులు ఇవ్వడం జరిగిందని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు. సిసిఆర్సి కార్డులు పొందిన రైతులకు రుణాలు ఇవ్వడంలో బ్యాంకర్లు సహకరించడం లేదని ఆయన అన్నారు. అధికారులు గ్రామ,మండల, జిల్లాస్థాయిలో బ్యాంకర్ల సమావేశాలు నిర్వహించి సిసిఆర్సి కార్డు దారులకు రుణాలు మంజూరుకు తగు చర్యలు తీసుకోవాలని ఆయన డి ఎ వో లను, ఆర్డీవోలను, ఎంఏఓ లను ఆయన ఆదేశించారు. డ్రోన్ల కొనుగోలుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం డ్రోన్ కార్పొరేషన్ ఏర్పాటు చేయడమైనదని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు. డ్రోన్లను డ్రోన్ కార్పొరేషన్ల నుండి మాత్రమే కొనుగోలు చేయాలని, ఇతర కంపెనీల నుండి డ్రోన్లను కొనుగోలు చేయకూడదని ఆయన తెలిపారు. డ్రోన్ లు అవసరమైన ప్రభుత్వ శాఖలు వారికి కావాల్సిన డ్రోన్ల కు సంబంధించి ప్రతిపాదనలను తయారు చేసి జిల్లా సంయుక్త కలెక్టర్ కు అందజేయాలని ఆయన తెలిపారు. డ్రోన్లను ప్రభుత్వం రాయితీపై అందజేస్తుందని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి సంయుక్త కలెక్టర్ జి గంగాధర్ గౌడ్, పిడి డిఆర్డిఏ శ్రీనివాసరావు, బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి గ్లోరియా, అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

---

# సామాజిక పింఛన్ల పంపిణీలో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

## గ్రామంలోని అవ్వ, తాతలను ఆప్యాయంగా పలకరిస్తు

## బుద్దపల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా







(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, సెప్టెంబర్ 1)

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన మాటప్రకారంసూపర్సిక్ పథకాలను అత్యంత ప్రతిష్టాత్మకంగా, యుద్ధ ప్రాతిపదికనఏర్పాటు చేశారనిపేర్కొన్నారు. ఈ సందర్భంగా కందుల ప్రజలతో మాట్లాడుతూ సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళుగా భావించిన ముఖ్యమంత్రి గత ఐదేళ్లకాలంలో గాడితప్పిన రాష్ట్రాన్నిసరైన మార్గంలోనడుపుకుంటూ ఎలాంటి ఒడిదుడుకులకు లోను కాకుండా ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలను సకాలంలో అందించేందుకు శ్రీకారం చుట్టారన్నారు. దీంతో రాష్ట్రప్రజలు సుఖసంతోషాలతో, సుభిక్షంగాఉన్నారన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్య మంత్రిచంద్ర బాబునాయుడు, ఆయన తనయుడు లోకేష్ బాబుతో కలిసి మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని భారతదేశంలో అగ్రస్థానంలో నిలబెట్టేందుకు వారు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. ఇప్పటికే సామాజిక పెన్షన్లలో మనదేశంలో మన రాష్ట్రం అగ్రస్థానంలో ఉందని పేర్కొన్నారు. అందులో భాగంగా సెప్టెంబర్ ఒకటో తేదీన కలుజువ్వలపాడ పంచాయతీలోని మేకలవారిపల్లి గ్రామంలో అర్హులైన లబ్ధిదారులందరికీ అవ్వతాతల యోగక్షేమాలను అడుగతూ ఎమ్మెల్యే కందుల పెన్షన్‌లు పంపిణీ చేశారు. అక్కడి గ్రామ ప్రజలను చిరునవ్వుతో పలకరిస్తూ వారితో గ్రామాలలో ప్రయాణం కొనసాగించారు. అనంతరం మండలంలోని బుడ్డపల్లిగ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు సీసీ డ్రైనేజీలకు ఏర్పాటు చేసిన శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తర్లుపాడు మండల, గ్రామ టిడిపి నాయకులు, సామాజిక పెన్షన్దారులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# ఎంతటి పోరాటానికైనా నేను సిద్ధం

## భారత చైతన్య యువజన పార్టీ అధ్యక్షులు రామచంద్ర యాదవ్







(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 1)

భారత చైతన్య యువజన పార్టీ అధ్యక్షులు రామచంద్ర యాదవ్ విజయవాడ నుండి పుంగనూరు వెళుతుండగా హైవేపై కలవాలని కరేడు రైతులు , రామకృష్ణాపురం గిరిజనులు ప్రయత్నం చేయగా అడుగడుగునా పోలీసు వారు అడ్డంకులు సృష్టించి ఎన్ని ఇబ్బందులు పెట్టినా అంతిమంగా బిట్రగుంట పెట్రోల్ బంకు వద్దకు రామచంద్ర యాదవ్‌ని కలసి ఉద్యమానికి మళ్లీ ఊపిరి పోయాలని కోరగా రెండు మూడు రోజులలో మీ గ్రామానికి వస్తాను మీ భూములు పోకుండా ఎంతటి పోరాటానికైనా త్యాగానికైనా నేను సిద్ధంగా ఉన్నానని రామచంద్ర యాదవ్ చెప్పారు. కరేడు గ్రామ ప్రజలకు స్వేచ్ఛ లేకుండా పోలీసు వారు అడుగడుగున ఆంక్షలు విధిస్తూ మా భూములను విండో సోలార్ ప్రాజెక్ట్ వారికి ఇచ్చే విధంగా వ్యవహరించటం ఎంతవరకు న్యాయమని రైతు ఉద్యమ నాయకుడు, 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. నెల్లూరు జిల్లాలో పోలీసు ఆంక్షలు ఉన్నాయని ప్రకాశం జిల్లాలో మాగుంట సుబ్బరామిరెడ్డి ఫ్యాక్టరీ వద్ద రామచంద్ర యాదవ్ గారిని కలుద్దామని ప్రయత్నం చేస్తే నెల్లూరు మరియు ప్రకాశం జిల్లాలో పోలీసులు అడ్డగించి రైతులను రామచంద్ర యాదవ్ దగ్గరికి పోకుండా చేయాలని ప్రయత్నం చేస్తే నిర్బంధాన్ని సైతం ఎదుర్కొనే కలవడం జరిగినదని మా ఉద్యమం శాంతియుతంగా జరుగుతుంటే ప్రభుత్వము పోలీసు వారు రైతులపై ఏకపక్షంగా రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూ ప్రజల హక్కులను కాలరాస్తూ భారీ పరిశ్రమల వారికి వత్తాసు పలకటం ఏమిటి అని ప్రశ్నించారు ప్రభుత్వము పోలీసు వారు రైతుల ఘోష ఆలోచించి చట్టబద్ధంగా వ్యవహరించాలని కోరారు. ఉద్యమం మళ్లీ రాష్ట్రవ్యాప్తంగా వ్యాపించేలాగా ప్రభుత్వం వ్యవహరించవద్దని విజ్ఞప్తి చేశారు.

# ఎన్టీఆర్ పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న దాదా



(షణ్ముఖ వెలుగు కంభం సెప్టెంబర్ 1)

గిద్దలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి ఆదేశానుసారం కంభం గ్రామ పంచాయతీ స్థానిక జుమ్మా మసీద్ సెంటర్ చిన్నా మసీద్ పరిసర ప్రాంతాల్లో ఒంగోలు పార్లమెంట్ ముస్లిం మైనార్టీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి అత్త ర్ షైక్ హుస్సేన్(దాదా) ఇంటింటికి తిరిగి ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు పటాన్ నాగుర్ వలి ఖాన్, సచివాలయ సిబ్బంది, ఏఎన్ఎం ఝాన్సీ రాణి, తదితరులు పాల్గొన్నారు.



# ఆర్ఎంబి అధికారుల నిర్లక్ష్యం

## అదుపు తప్పి ఆర్టీసీ చక్రం కింద పడిన బైక్ యువకుడి మృతి







(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, సెప్టెంబర్ 1)

కొండపి నుండి అనకర్లపూడి వెళ్లే రోడ్డు మార్గం అడుగుకు ఒక గుంత అడుగకు ఒక గొయ్యి రోడ్డంతా గుంతల మయం చినుకు పడితే చిత్తడే. కొండపి అనకర్లపూడి మధ్యలో గల శాంతినికేతన్ హైస్కూల్ దగ్గర కొండపి నుంచి చిలంకూరు వెళుతూ చేజర్ల గంగాధర్ బస్సుని క్రాస్ చేసే క్రమంలో రోడ్డు పక్క నుండి బస్సును క్రాస్ చేసే టైంలో గుంతలో టైర్ స్కిడ్ అయ్యి కొండేపి నుంచి ఒంగోలు వెళ్తున్న ఆర్టీసీ బస్సు వెనుక టైర్ కిందపడి అక్కడకక్కడి మృతి చెందారు. సంఘటన స్థలానికి చేరుకొని కొండపి పోలీసులు విచారిస్తున్నారు. పోస్టుమార్టం నిమిత్తం కొండపి ప్రభుత్వ వైద్యశాలకి మృతదేహాన్ని తరలించారు.

# పింఛన్‌లను సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి








(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, సెప్టెంబర్ 1)

పింఛన్ లను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. బాపట్ల మండలం ఈతేరు గ్రామంలో జిల్లా కలెక్టర్ సోమవారం పింఛన్లను పంపిణీ చేశారు. పింఛన్లను సిబ్బంది సక్రమంగా పంపిణీ చేస్తున్నారా లేదా అంటూ లబ్ధిదారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పింఛన్లను సకాలంలో అందిస్తున్నారా అని అడిగారు. పింఛన్ ల పంపిణీపై కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఇద్దరు వితంతు, వృద్ధులు, మంచం పట్టిన వారికి కలెక్టర్ చేతుల మీదుగా పింఛన్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఏ పీడీ శ్రీనివాసరావు, ఆర్డీవో గ్లోరియా, తహసిల్దార్ సలీమా, తదితరులు పాల్గొన్నారు.

# స్వయంగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పెన్షన్లు అందజేసిన యాగంటి మల్లికార్జునరావు

**సెప్టెంబర్ నెల పింఛన్ల కోసం**
**రూ.2746 కోట్లు విడుదల చేసిన ప్రభుత్వం**
**రాష్ట్రవ్యాప్తంగా 63.61 లక్షల మందికి పింఛన్ల పంపిణీ**



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, సెప్టెంబర్ 1)

మాచర్ల పట్టణంలో స్వయంగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు అందజేసిన మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు. ఈ కార్యక్రమంలో యాగంటి మాట్లాడుతూ 'పేదల సేవ' కార్యక్రమంలో భాగంగా మాచర్ల లో ఎన్టీఆర్ భరోసా పథకం కింద లబ్ధిదారుల ఇళ్లకే స్వయంగా పింఛన్లు అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ నెలకు సంబంధించి పింఛన్ల పంపిణీకి ఏర్పాట్లు పూర్తి చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 63,61,380 మంది లబ్ధిదారులకు పింఛన్లు అందించేందుకు రూ.2746.52 కోట్ల నిధులను గ్రామ, వార్డు సచివాలయాలకు విడుదల చేసింది. సెప్టెంబర్ ఒకటో తేదీ నుంచి సచివాలయ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి పింఛన్లను పంపిణీ చేసారు.పాత పింఛన్లతో పాటు కొత్తగా మంజూరైన 7,872 మంది స్పౌజ్ పెన్షన్ లబ్ధిదారుల కోసం అదనంగా రూ.3.15 కోట్లు విడుదల చేశామని తెలిపారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి పింఛన్ల కోసం ప్రభుత్వం ఏకంగా రూ.32,143 కోట్లు కేటాయించిందని, ఇది దేశంలోనే రికార్డు అని ఆయన పేర్కొన్నారు. పింఛన్ల పంపిణీలో మరింత పారదర్శకత కోసం లబ్ధిదారుల జియో-కోఆర్డినేట్స్‌ను కూడా నమోదు చేస్తున్నట్లు యాగంటి మల్లికార్జునరావు వివరించారు. యన్‌టిఆర్ స్ఫూర్తితో మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 2014 నుండి 19 మధ్యకాలంలో పట్టిసీమ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను కడవలోని పులివెందులకు, చిత్తూరు జిల్లాకు సాగునీరు, త్రాగునీరు అందించిన రైతు నాయకుడు చంద్రబాబు అని యాగంటి వెల్లడించారు. 2014 నుండి 19 కాలంలో 12,500 కోట్లలతో రాయలసీమలోని నీటి ప్రాజెక్టులకు ఖర్చుపెట్టి దాదాపుగా రాయలసీమలో ఉన్న ప్రాజెక్టులు 80 శాతం పూర్తి చేసిన ఘనత చంద్రబాబుది అని, దాని తర్వాత 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ పార్టీ కేవలం 2% కూడా పనులు పూర్తి చేయకుండా రాయలసీమకు అన్యాయం చేసి రాయలసీమ రైతులను మోసం చేసిందని, రైతుల గొంతు కోసిన పార్టీ వైసిపి పార్టీ అని యాగంటి వెల్లడించారు. మళ్లీ 2024లో కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ 15 నెలల కాలంలో 3890 కోట్లు కేటాయించి రాయలసీమని రతనాలసీమ చేయడానికి యుద్ధ ప్రతిపాదకన హంద్రీనీవా ప్రాజెక్టు పనులు పూర్తిచేసి ఆంధ్ర రాష్ట్రానికి చివర నియోజకవర్గమైన కుప్పం వరకు కృష్ణా జలాలని 730 కిలోమీటర్ల ప్రవహించి, కుప్పం కి నీరు అందించిన ఘనత కూటమి ప్రభుత్వాన్నిది. అని యాగంటి మీడియా సమావేశంలో వెల్లడించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగో లేకపోయినా కూడా చంద్రబాబు నాయుడు ఉన్న పరిపాలన అనుభవం తోటి దేశ ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఆశించిన విధముగా రాష్ట్రంలో అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలను భారీగా అందిస్తూ సూపర్ సిక్స్ పథకాలను ఇప్పటికే ప్రజలకు చేరవేసి రాష్ట్రంలో ఉన్న రైతాంగానికి ఉపయోగకరమైన సాగినీటి ప్రాజెక్టులను, లిఫ్ట్ ఇరిగేషన్లను యుద్ధ ప్రాతిపదికంగా పూర్తి చేస్తున్న విజనరి లీడర్ నారా చంద్రబాబునాయుడు అని యాగంటి వెల్లడించారు..రాబోయే రోజుల్లో రాష్ట్రంలో ఉన్న ప్రతి ఎకరానికి సాగునీరు అందించి పుష్కలంగా పంటలు పండించి రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్ చేయటమే ధ్యేయంగా పనిచేస్తున్న నాయకుడు నారా చంద్రబాబు నాయుడు అని, అలాగే మాచర్ల నియోజకవర్గ ప్రజలు గత 70 సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న వరకపొడిసెల ప్రాజెక్టు కూడా తొందర్లో మన ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి, ఎంపీ లావు కృష్ణదేవరాయలు సహకారంతో ప్రాజెక్టును పూర్తి చేసి మన పల్నాడు ప్రాంతంలో ప్రతి ఎకరాకు సాగునీరు అందించే మహోరీత్కరమైన కార్యక్రమాన్ని విజయ వంతం చేస్తామని యాగంటి వెల్లడించారు. వైసిపి పార్టీ చేసే మోసపూరితమైన తప్పుడు ప్రచారాలని రాష్ట్ర ప్రజలు ఎవరు కూడా నమ్మవద్దని 2019లోనే వైసిస్ పార్టీ నమ్మి ఓటు వేసినందుకు ఆంధ్ర రాష్ట్రాన్ని 30 సంవత్సరాలు వెనక్కి వెళ్లిందని కావున వైసీపీ పార్టీని ఇంకెప్పుడు కూడా నమ్మి మోసపోవద్దని అభివృద్ధి చేస్తున్న కూటమి ప్రభుత్వానికి అండగా నిలబడి మన రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుందామని యాగంటి రాష్ట్ర ప్రజలు కోరారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన 1984లోనే, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు ముఖ్యమంత్రి అయిన వెంటనే, అప్పటివరకు అధికార పార్టీ రాజకీయ నాయకుల రికమండేషన్ తో ఇస్తున్న ప్రభుత్వ టీచరు ఉద్యోగాలను నిలిపివేసి సమాజంలో కులమతాలకు, అధికార రాజకీయ నాయకులకు అతీతంగా అర్హత ఉన్న నిరుద్యోగులకు డి.ఎస్.సి మెరిట్ ద్వారా ఉద్యోగాలు నియమించి, విద్యారంగానికి నూతన విధానాన్ని నాంది పలికారు. నందమూరి తారక రామారావు అని యాగంటి వెల్లడించారు. 14 సంవత్సరాల ముఖ్యమంత్రి హెరీదాలో 13 సార్లు డీఎస్సీ నిర్వహించి రాష్ట్రంలో దాదాపు 1,85,000 మందికి ప్రభుత్వ టీచర్స్ నియమకాలు చేపట్టి విద్యారంగాన్ని బలోపేతం చేసిన వ్యక్తి నారా చంద్రబాబు నాయుడు అని వెల్లడించారు. 2024 ఎన్నికల ముందు కూటమి పార్టీలు ఇచ్చిన మాట ప్రకారం అధికారంలో వచ్చిన సంవత్సరంలోపే విజయవంతంగా మెగా డీఎస్సీ నిర్వహించి 16,347 టీచర్లను నియమించి విద్యారంగానికి పూర్వవైభవం తెచ్చిన ఘనత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబుది అని యాగంటి వెల్లడించారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు, విద్యా రంగంలో చేపట్టిన మార్పులు ఫలితం గా 2025 సంవత్సరంలో పదో తరగతిలో సాధించడమే పరీక్షల్లో మంచి ఫలితాలు అందుకు నిదర్శమని యాగంటి లోకేష్ బాబుని కొనియాడారు..2019 ఎన్నికల ప్రచారంలో అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డి.ఎస్.సి నిర్వహించి టీచర్ నియమకాలు చేపడతామని అబద్దాల మాటలు చెప్పి, అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క మెగా డిఎస్సీ నిర్వహించకుండా విద్యారంగాన్ని నిర్వీర్యం చేసి స్కూల్స్, కాలేజీలకు కనీస సౌకర్యాలు కల్పించకుండా నాడు- నేడు పేరు తో ప్రభుత్వ విద్యా సంస్థలకు వైఎస్ఆర్ పార్టీ రంగులు వేసి నిధులు దుర్వినియోగం చేసి, విద్యారంగాన్ని పతనం చేసిన వ్యక్తి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని యాగంటి వెల్లడించారు. ఆర్థిక సమస్య వల్ల ఆంధ్ర రాష్ట్రంలో ఏ ఒక్క పిల్లలు చదువు ఆగిపోకూడదని, ఇంట్లో ఎంత మంది ఉంటే అంత మందికి తల్లికి- వందనం పథకం ద్వారా ప్రతి ఒక్కరికి 13000 రూపాయలు వారి తల్లి అకౌంట్లో వేయటమే కాకుండా, పిల్లలకి స్కూల్ లలో సన్నబియ్యంతో భోజనం పెడుతూ, వారికి పుస్తకాలు, బాగ్స్, బట్టలు ఇచ్చి వారిని ప్రోత్సహించి, విద్యారంగాన్ని దేశంలోనే ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయని విధంగా భారీగా నిధులు కేటాయించి, రాష్ట్రంలో నిరక్షరాస్యత నిర్మూలించడమే ధ్యేయంగా పని చేస్తుంది కూటమి ప్రభుత్వం అని యాగంటి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బూత్ ఇంచార్జిలు బండ్ల శ్రీనివాసరావు, బండ్ల బ్రహ్మం, కౌన్సిలర్ చందు గౌడ్, సచివాలయ అడ్మిన్ శ్రీలక్ష్మి మరియు స్టాఫ్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలకు డాక్టర్ చాపల వంశీకృష్ణ చేస్తున్న సేవలు ఆదర్శనీయం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 1)

ప్రభుత్వ పాఠశాలలలో చదివే విద్యార్థులకు శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ చాపల వంశీకృష్ణ దంపతులు చేస్తున్న సేవలు ఆదర్శనీయమని ఒంగోలు మండల విద్యాశాఖ అధికారి కిషోర్ బాబు తెలియజేశారు. ఒంగోలులోని సత్యనారాయణపురం మరియు ప్రకాశం కాలనీ-ఇస్లాం పేట ప్రాంతాలలోని ప్రభుత్వ పాఠశాలలలో శ్రీరామ్ బాల సంస్కార కేంద్రాలను ఒంగోలు మండల విద్యాశాఖ అధికారి కిషోర్ బాబు ప్రారంభించారు. శ్రీరామ్ బాల సంస్కార కేంద్రాలలో పేద విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని వారికి సాయంత్రం పూట ట్యూషన్లు చెప్పే విధంగా అర్హులైన, అనుభవజ్ఞులైన టీచర్లను డాక్టర్ వంశీకృష్ణ గారి సొంత నిధులతో నియమించి విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలియజేశారు. గత కొన్ని సంవత్సరాలుగా కొత్తపట్నం మండలంలోని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు తరగతుల వారీగా మొదటి ర్యాంకు సాధించిన వారికి, అలాగే పూర్తిస్థాయి హాజరు కలిగిన వారికి ప్రోత్సాహకాలు, జ్ఞాపికలు అందించి వారికి చదువు పట్ల ఆసక్తి కలిగేలా ప్రోత్సహిస్తున్నారు. అలాగే ఒంగోలులోని ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థులను ప్రోత్సహించే విధంగా తరగతుల వారీగా మొదటి ర్యాంకు సాధించిన విద్యార్థులకు ఉత్తమ ప్రతిభ అవార్డు మరియు హాజరు శాతం ఎక్కువగా ఉన్నవారికి ఉత్తమ విద్యార్థి అవార్డులు అందజేశారని డాక్టర్ చాపల వంశీకృష్ణ చేసే సేవలో తాను కూడా భాగం అయినందుకు చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రముఖ ఎముకలు, కీళ్లు మరియు కీళ్ళ మార్పిడి శస్త్ర చికిత్స వైద్య నిపుణులు డాక్టర్ చాపల వంశీకృష్ణ గారు మాట్లాడుతూ చిన్నప్పుడు తాను కూడా గవర్నమెంట్ స్కూల్లో చదువుకున్నానని, ఇప్పుడున్న కనీస వసతులు కూడా అప్పుడు లేవని, ప్రభుత్వం పాఠశాలలను బాగా అభివృద్ధి చేసిందని, తన వంతు సహాయంగా ప్రభుత్వ విద్యార్థులకు నోట్ పుస్తకాలు, విద్యార్థులకు ప్రతిభా అవార్డులు, విద్యార్థులు చదువులో రాణించాలని, నేటి బాలలను రేపటి ఉత్తమ పౌరులుగా సంస్కరించడం కోసం సాయంత్రం పూట ఉచితంగా ట్యూషన్ చెప్పడానికి అర్హులైన, అనుభవజ్ఞులైన టీచర్లను తమ సొంత ఖర్చులతో నియమించామని, తద్వారా వారిని సరియైన నడత, నడవడిక నేర్పించి సమాజంలో ఉన్నత ప్రయోజకులను చేయాలనేది తన లక్ష్యమని తెలియజేశారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పిల్లలకు శ్రీరామ్ హాస్పిటల్ నందు ఉచిత ఓ.పి కల్పించి వారికి ఉచితంగా వైద్యం అందిస్తానని తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల చేత సెల్ ఫోన్లు చూడకుండా ఉంటామని, బాగా చదువుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు. ప్రముఖ హైరిస్క్ ప్రెగ్నెన్సీ, సంతాన సాఫల్య స్పెషలిస్ట్ డాక్టర్ చాపల శాంత కుమారి మాట్లాడుతూ పేద విద్యార్థులకు తమ వంతుగా సహాయం చేసేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ బైరెడ్డి ప్రవీణ్ కుమార్, మార్కెటింగ్ మేనేజర్ షేక్ ఖాసిం సైదా, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్‌లు గోపి, అనిల్, సత్యనారాయణపురం, ప్రకాశం కాలనీ ప్రధానోపాధ్యాయులు హేమలత, పుష్పలత, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, వారి సిబ్బంది పాల్గొన్నారు.





# రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను తగలబెట్టిన బిజెపి నాయకులు









**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 1)**

ఇటీవల రాహుల్ గాంధీ బీహార్ పర్యటనలో భాగంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తల్లి మీద చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా సోమవారం ఒంగోలు కలెక్టర్ ఆఫీస్ వద్ద నిరసన తెలిపి రాహుల్ గాంధీ దిష్టి బొమ్మ తగలపెట్టి వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో రాహుల్ గాంధీ మీద కేసు బుక్ చేయాలని బిజెపి తరపున అర్జీ అందజేసారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు సేగ్గెం శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇటీవల బీహార్ పర్యటనలో ఉన్న రాహుల్ గాంధీ మన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తల్లిమీద అనుచిత అసభ్యకర వ్యాఖ్యలను బిజెపి తీవ్రంగా ఖండిస్తూ ఆయనను తక్షణమే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం బిజెపి ఒంగోలు అసెంబ్లీ ఇంచార్జ్ వైసీ యోగయ్య యాదవ్ మాట్లాడుతూ కోహినూర్ వజ్రం కన్నా ఎన్నో రెట్లు విలువైన వజ్రాన్ని నరేంద్ర మోడీ రూపంలో ఈ దేశ ప్రజలకు అందించిన నరేంద్ర మోదీ తల్లి గురించి అసభ్యకరంగా అనుచిత వ్యాఖ్యలు చేసిన రాహుల్ గాంధీని వెంటనే అరెస్ట్ చేయాలని, దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈవీఎం పైన రాద్ధాంతం చేస్తున్న రాహుల్ గాంధీ ముందుగా దేశంలో 2004 నుండే ఈవీఎం ద్వారా ఎన్నికలు నిర్వహిస్తున్న విషయం మర్చిపోయారన్నారు. అప్పుడు అధికారంలో ఉన్నది మీ మన్మోహన్ సింగ్ నాయకత్వంలో యూపీఏ ప్రభుత్వమని మర్చిపోయినట్లున్నారని విమర్శించారు. రాబోవు బీహార్ ఎన్నికలలో లబ్ధి పొందాలని ఓట్ చోరీ పేరుతో ఎన్ని ర్యాలీలు చేసినా ప్రయోజనం లేదన్నారు. ఒక్క బీహార్ మాత్రమే కాదు దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగిన బిజెపి నాయకత్వంలోని ఎన్డీఏ కూటమి మాత్రమే అధికారంలోకి వస్తుందని రాహుల్ గాంధీ పగటి కలలు మానుకోవాలని హితవు పలికారు. ఇంకొక 25 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ అధికారానికి వస్తుంది అనే ఆలోచనను రాహుల్ గాంధీ మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు పివి కృష్ణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మాకినేని అమరసింహ, మహిళా నాయకురాళ్లు టి సత్యవతి, పి అపర్ణ, బొద్దులూరి అంజనేయులు, దామోదర్, రాజేష్ వర్మ, డి శివాజీ, తిరుమలరావు, శివ, విజయ్ మోడీ, నాగేంద్ర యాదవ్, బి రాజశేఖర్, కావూరి వాసు, కాటా రాధాకృష్ణమూర్తి, సుధాకర్ యాదవ్, రవి యాదవ్, బాలకోటయ్య, బెల్లం కోటేశ్వరరావు, సురేష్, కళ్యాణ్‌రెడ్డి, బోడపాటి బ్రహ్మయ్య, బోధ వరప్రసాద్, కోటిరెడ్డి, సురేష్, నన్నెపోగు సుబ్బారావు, గుర్రం రంగనాథ్, గరికపాటి రవితేజ, ఏమని బలరాం, తదితరులు పాల్గొన్నారు.

## భీమవరం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ



**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 1)**

మండల పరిధిలోని భీమవరం గ్రామంలో సోమవారం వృద్ధాప్య, వికలాంగులు, వితంతువులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమం జరిగింది. తమ అవసరాలకు ఎవరి వద్ద చేయి అడగకుండా వారి అవసరాలు వారే తీర్చుకునే విధంగా ప్రతినెలా వృద్ధాప్య. వితంతువులకు రూ.4,000, వికలాంగులకు రూ.6,000, శాశ్వత వికలాంగులకు రూ.15వేలు చొప్పున ప్రతినెల 1వ తేదీ ఉదయాన్నే మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెన్షన్ డబ్బులు పంపిస్తున్నారు. అవి అందుకున్న అమితమైన సంతోషం తెలియజేస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకి లబ్ధిదారులందరూ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వం వారు మంజూరు చేసిన వికలాంగుల సర్టిఫికెట్లను వారికి అందజేసారు. భీమవరం గ్రామ టిడిపి అధ్యక్షులు జాజుల రవి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# చంద్రబాబు 50 ఏళ్ల ప్రజాజీవితం ఆదర్శం

### నిజాయతీకి నిలువుటద్దం

### అభివృద్ధి, సంక్షేమంలో చంద్రబాబుకి పోటీ లేరు, రాలేరు

### రాష్ట్రంలో త్వరలోనే 10 లక్షలమందికి కొత్త పింఛన్లు

### వినుకొండ పింఛన్ల పంపిణీలో చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు





**(షణ్ముఖ వెలుగు, వినుకొండ, సెప్టంబర్ 1)**

సీఎం చంద్రబాబు 50 ఏళ్ల సుదీర్ఘ ప్రజాజీవితం ఆదర్శమని, నీతినిజాయతీలకు నిలువుటద్దం, ఆయనకు సాటి లేరు, వేరెవరూ రాలేరని చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. తొలిసారి సీఎంగా బాధ్యతలు తీసుకుని 30 ఏళ్లు అవుతున్న సందర్భాన్ని తరచి చూస్తే సంపద సృష్టి, సంస్కరణలు, దార్శనికత, అభివృద్ధి, ఆత్మవిశ్వాసం అన్న పదాలకు నిర్వచనంగా నిలిచారని కొనియాడారు. త్వరలోనే సుమారు 10 లక్షల మందికి సామాజిక పింఛన్లు ఇచ్చేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. వినుకొండ ఒకటో వార్డు సిద్ధార్థ నగర్‌లో సోమవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పాల్గొన్నారు. లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛను సొమ్ము అందజేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు 1995 సెప్టెంబర్ 1న మొదటిసారి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారని అప్పట్నుంచీ ప్రజా జీవితంలో అరుదైన ఆదర్శ సీఎంగా దేశంలోనే నిలిచారన్నారు . మహిళలకు విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో సముచిత అవకాశాలు ఇచ్చారని, రాజకీయాల్లో వారికి రిజర్వేషన్లు కల్పించి ప్రోత్సహించారన్నారు. దేశంలో డ్వాక్రా సంఘాలను ప్రారంభించిన తొలి సీఎం చంద్రబాబు అని మహిళలందరూ చాలా గర్వంగా చెబుతున్నారన్నారు. పింఛన్ల విషయానికొస్తే ఒకే సంతకంతో రూ.3 వేల పింఛను రూ.4 వేలు దివ్యాంగులకు పింఛన్ రెట్టింపు చేసిన ఏకైక సీఎం చంద్రబాబు అని, అలాంటి పాలనలో ఎవరు దేనికి భయడాల్సిన పరిస్థితి రాదన్నారు. దివ్యాంగుల పింఛన్ల విషయంలో వైకాపా చేస్తున్న విష ప్రచారాల్ని నమ్మాల్సిన పని లేదన్నారు. 64లక్షల మందికి ఏటా రూ,34 వేల కోట్లతో అందిస్తున్న సామాజిక పింఛన్లు దేశంలోనే అతిపెద్ద సంక్షేమ కార్యక్రమంగా పేర్కొన్నారు. దివ్యాంగుల పింఛన్ల మొత్తం లబ్దిదారుల్లో 1శాతం అర్హత లేని వారు ఉండడం గత ప్రభుత్వంలో జరిగిన అక్రమాలకు నిదర్శనమని, వాటినే సరిచేసే ప్రయత్నం చేస్తున్నామన్నారు. అనర్హులుగా తేలిన వారిపై కఠిన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంటుందని, ఈలోపుగా వారే స్వచ్ఛందంగా వదులుకుంటే మంచదని సూచించారు. రైతులంతా స్వచ్ఛందంగా భూములు ఇచ్చిన అమరావతిపై ఇప్పటికీ అమానుష అసత్య ప్రచారాలు వైకాపాకి నీచ వైఖరికి నిదర్శనమన్నారు. వీటి మధ్యనే సీఎం చంద్రబాబు పోలవరం, అమరావతిని పరుగులు పెట్టిస్తున్నారని త్వరలో ఆ ఫలితాలు చూస్తామన్నారు. 90శాతం రాయితీపై అందిస్తున్న డ్రిప్ పరి కరాలను రైతులంతా సద్వినియోగం చేసుకుని ఉద్యాన పంటల్లో కొత్త విప్లవం తీసుకుని రావాలని పిలుపునిచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్న ప్రజా దర్బార్‌ను సద్వినియో గం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం ద్వారా చేయగలిగిన పనులు, పరిష్కరించగలిగిన సమస్యలు అన్నీ అక్కడ చెప్పుకోవచ్చని పేర్కొన్నారు. రేషన్ కార్డులు లేని వారు వాటి కోసం దరఖాస్తులు చేసుకోవాలని, అవి వచ్చిన వెంటనే అర్హత ఉన్న వారి నుంచి కొత్త పింఛన్ల కోసం దరఖాస్తులు తీసుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు, కూటమి నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వినాయకునికి ప్రత్యేక పూజలు







**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టంబర్ 1)**

ఒంగోలులోని కోర్ట్ సెంటర్లో ఏర్పాటు చేసిన వినాయకుని వద్ద సోమవారం ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు, నాగసత్యలత దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఒంగోలులోని కోర్ట్ సెంటర్‌లో మాతా శిశు వైద్యశాల ఎదురు కార్పొరేటర్ తిప్పరమల్లి రవితేజ, గణేష్ యూత్ ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన శివపార్వతిల కళ్యాణ మహోత్సవంలో దామచర్ల దంపతులు పాల్గొన్నారు.



అనంతరం భక్తులకు ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ గంగాడ సుజాత, టిడిపి నగర అధ్యక్షులు బండారు మదన్, కొఠారి నాగేశ్వరరావు, రమణయ్య, అబ్బురి శ్రీనివాసరావు, కామేపల్లి శ్రీనివాసరావు, పప్పు శ్రీనివాసరావు, కుమార్, నగరంలోని కార్పొరేటర్‌లు, డివిజన్‌లోని భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఐసిలో ఘనంగా వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు



(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 1)

భారతీయ జీవిత బీమా సంస్థ ఏర్పాటు చేసి 69 వసంతాలైన సందర్భంగా స్థానిక శాటిలైట్ కార్యాలయంలో వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్ఐసి వారోత్సవాలను స్థానిక బ్రాంచ్ మేనేజర్ గోపాల్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. భారతదేశంలో ప్రజల బీమా మరియు పొదుపు రంగంలో అగ్రగామిగా ఉన్న ఎల్ఐసి సేవలను ప్రతి ఒక్కరు చదివేగం చేసుకోవాలని సూచించారు. ఎల్ఐసి ఏఏవో సుబ్బారావు, అభివృద్ధి అధికారులు పి.సుబ్రహ్మణ్యం, పి.చిరంజీవి, లియోఫీ మార్కాపురం బ్రాంచ్ అధ్యక్షులు పిల్లి బాల నరసయ్య, మాజీ అధ్యక్షులు మేడా నరసింహారావు, ఎల్ఐసి ఏజెంట్లు పాల్గొన్నారు.

## పుల్లలచెరువులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ



(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, సెప్టెంబర్ 1)

ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ సెప్టెంబర్ 1న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైంది. రాష్ట్ర ప్రభుత్వం రూ.2,746.52 కోట్లు విడుదల చేసి 63 లక్షలకి పైగా లబ్ధిదారులకు సెప్టెంబర్ నెల పింఛన్లు అందజేస్తోంది. ఇందులో భాగంగా పుల్లలచెరువు మండలం పుల్లలచెరువు గ్రామపంచాయతీలో ఉదయం ఏడు గంటల నుంచి పింఛన్ల పంపిని ప్రారంభించారు. పుల్లలచెరువు మండల ఎంపీడీవో మరియదాసు, తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ పయ్యావుల ప్రసాద్, మాజీ వైస్ సర్పంచ్ చిరదల రవి దగ్గరుండి కొంతమంది లబ్ధిదారులకు పెన్షన్ల అందజేశారు. మండల కన్వీనర్ పయ్యావుల ప్రసాద్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఏ ఒక్కరి పెన్షన్ తీసివేయలేదని కొంతమంది కావాలని దుష్ప్రచారం చేస్తున్నారని ఇటువంటి అసత్య ప్రసారాలు ఎవరు నమ్మవద్దని తెలుగుదేశం పార్టీ ఎప్పుడు ప్రజలకు మంచి చేయటానికి ముందుంటుందని ఆయన తెలియజేశారు.

## ఎస్సీ కార్పోరేషన్‌కు నిధులు మంజూరు చేయాలి

### ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ అమలుపై సమీక్ష చేయాలి

### సాంఘీక సంక్షేమశాఖ మంత్రి స్వామికి దళిత నేత నీలం విజ్ఞప్తి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 1)

ఎస్సీ కార్పోరేషన్ నిధులు మంజూరు చేయాలని ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ అమలుపై సమీక్ష జరపాలని సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామిని దళిత నేత నీలం నాగేంద్రరావు విజ్ఞప్తి చేశారు. సోమవారం కలెక్టరేట్లో ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్, మానిటరింగ్ కమిటి సమావేశంలో పాల్గొనడానికి వచ్చిన మంత్రి స్వామిని మాదిగ సంక్షేమ పోరాట సమితి అధ్యక్షులు సుజన్ మాదిగ, మాల మహానాడు అధ్యక్ష, కార్యదర్శులు దారా అంజయ్య, కాకుమాని రవితో కలిసి నీలం నాగేంద్రరావు కలిసి దళిత సమస్యలపై చర్చించారు. ఎన్నికల మానిఫెస్టోలో చెప్పిన విధంగా మాల, మాదిగ కార్పోరేషన్లకు 2024-25 ఆర్థిక సంవత్సరంలో వందల కోట్ల రూపాయలు కేటాయించారే గానీ ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదు. మరల 2025-26 ఆర్థిక సంవత్సరములో వేల కోట్ల రూపాయలు మాల, మాదిగ కార్పోరేషన్లకు కేటాయిస్తూ జిఓలు ఇచ్చారే గానీ తరువాత అన్లైన్ కూడా ఆపివేశారు. ఇడబ్ల్యూయస్ పేరుతో అగ్రకులాలకు బిసి కార్పోరేషన్ ద్వారా 50 సంవత్సరాల అర్హతగా సబ్సిడి ఋణాలకు దరఖాస్తు స్వీకరించారు. కానీ ఎస్సీలకు మాత్రం సబ్సిడి ఋణాలకు అర్హత 60 యేళ్ళు అని ప్రకటించారు. అలాగే రాష్ట్రంలోని జనాభా నిష్పత్తి ప్రకారం ఎస్సీలకు ఋణాలు ప్రకటించకుండా తూతూ మంత్రంగా ప్రకటించారన్నారు. సబ్సిడి ఋణాల యూనిట్లు లబ్ధిదారుల స్వేచ్ఛకు వదిలేయకుండా కేంద్ర ప్రభుత్వ బ్యాంకులతో సంబంధం లేకుండా ఇచ్చే ఎన్.ఎస్.ఎస్.డి.సి. ఋణాలు లాగా "కాబూలివాలా" నిబంధనలు విధించడం సరికాదన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వం ద్వారా రాష్ట్రంలో ఎస్సీ నిరుద్యోగులకు బ్యాంకులతో సంబంధం లేకుండా అమలయ్యే ఎన్.ఎస్.ఎస్.డి.సి, ఎన్.ఎస్.కె.ఎఫ్.డి.సి. ఋణాలు ఈ సంవత్సరమయిన తెప్పించాలన్నారు. అలాగే దళితుల భూ సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన కొనేరు రంగారావు జి.ఓలను అమలు చేయాలన్నారు. ప్రతి జిల్లాలో ఒక డిప్యూటి కలెక్టర్, రెవిన్యూ డివిజన్ వారీగా కె.ఆర్.సి.సి తహశీల్దార్లు ఉన్న కానీ దళితుల భూమి వివాదాలపై పనిచేయడం లేదన్నారు. దళితులకు స్మశాన భూములు కేటాయించాలని జి.ఓ.నెం.1235 జి.ఓ ఉన్న కానీ 16 యేళ్ళయినా అమలు జరగలేదన్నారు. దళితుల స్మశాన భూమి కోసం ప్రభుత్వ భూములు కేటాయించాలని లేదా ప్రైవేటు భూములు కొనైనా ఇవ్వాలని ఆదేశాల అమలులో అధికారులు వివక్ష చూపిస్తున్నారన్నారు. జిల్లాలోని సుమారు 270 గ్రామాల్లో దళితులకు స్మశాన భూములు లేవన్నారు. దళితులు పోరాడి సాధించుకున్న ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ 2013 చట్టం 2023తో ముగిసిందని ఆ పదేళ్ళలో కూడా సబ్ ప్లాన్ నిధులు పంచపాండవులు - మంచంకోళ్ళ కథలా ప్రభుత్వాలు మార్చుయన్నారు. 2023లో ఆర్డినెన్స్ తెచ్చారే కానీ అసెంబ్లీలో ఆమెదించలేదన్నారు. కావున ఎస్సీ కార్పోరేషన్ నిధులు, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు, కొనేరు రంగారావు జి.ఓ.లు అమలు చేయాలని సాంఘీక సంక్షేమశాఖ మంత్రి స్వామిని దళిత నాయకులు నీలం నాగేంద్రరావు, కొమ్ము సుజన్ మాదిగ, కాకుమాని రవి, దారా అంజయ్య, విజయ్ కుమార్, గద్దె రాజు, తదితరులు కలిశారు.

# ప్రజల ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, బాధితులకు సత్వర న్యాయం అందిస్తాం

### జిల్లా ఎస్పీ ఎస్పీ దామోదర్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 1)

ప్రకాశం జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు, ప్రజల సమస్యల పరిష్కారానికి పోలీసులు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. ప్రజా ఫిర్యాదులను పరిష్కారించుటకు సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన 'మీకోసం' కార్యక్రమంలో భాగంగా జిల్లాలో నాలుగు దిక్కుల నుండి వచ్చిన ఫిర్యాదారులు జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్, పోలీస్ అధికారులకు విన్నవించుకున్నారు. జిల్లా ఎస్పీ ఫిర్యాదుదారులతో ముఖాముఖీగా మాట్లాడి వారి సమస్యల పూర్వాపరాలను అడిగి తెలుసుకుని, వాటిని చట్టపరిధిలో త్వరితగతిన పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులపై సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులకు జిల్లా ఎస్పీ గారు తక్షణమే ఆదేశాలు జారీ చేశారు. ప్రజా సమస్యలపై వెంటనే విచారణ చేపట్టి, చట్ట ప్రకారం విచారణ జరిపి భాదితులకు సత్వరం న్యాయం అందించేలా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎక్కువ భూ వివాదాలు, కుటుంబ కలహాలు, భర్త, అత్తారింటి వేధింపులు, చీటింగ్, జాబ్ ఫ్రాడ్, ఇతర సమస్యల గురించి ప్రజా పిర్యాదులు వచ్చాయి.

ఈ కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని....

చీటి పాట పేరుతో తన వద్ద నుండి గుండాయపాలెంకు చెందిన ఒక మహిళా, మరొకరు లక్ష రూపాయల గల ఒక చీటి కట్టించుకొని చివరకు డబ్బులు చెల్లించకుండా మోసం చేశారని, తాను చెల్లించిన డబ్బులు అడుగుతుంటే ఇవ్వడంలేదని ఒంగోలు మండలం, గుండాయపాలెంకు చెందిన వ్యక్తి పిర్యాదు. ఒంగోలులోని ఓ ఆటో ఫైనాన్స్ ద్వారా హోండా షైన్ మోటార్‌సైకిల్‌ను రూ.75,000కి కొనుగోలు చేసి, ముందుగా రూ.40,000 అడ్వాన్స్‌గా చెల్లించినట్లు తెలిపారు. మిగిలిన మొత్తం కంటే ఎక్కువ మొత్తాన్ని ఈఎంఐల రూపంలో చెల్లించినప్పటికీ, వారు తమం వేలు పెట్టించకుండా, ఇబ్బందులకు గురి చేస్తున్నారని, వెంకటేశ్వర కాలనీకి చెందిన వ్యక్తి ఫిర్యాదు. ఒంగోలు, గాంధీ రోడ్డులో ఉన్న బంగారం షాపులో కొత్త బంగారం వస్తువుల కొరకు రూ.3 లక్షలు నగదు చెల్లించగా, పాత చైన్ తీసుకొని కొత్త చైన్ తయారు చేసి ఇస్తానని చెప్పి బంగారం తీసుకున్నట్టు తెలిపారు. కానీ కొంతకాలంగా బంగారం ఇవ్వకుండా ఇబ్బందిపైటుతున్నారని ఇందిరమ్మ కాలనీకి చెందిన మహిళ ఫిర్యాదు చేసారు. ఈ కార్యక్రమంలో మహిళ పోలీస్ స్టేషన్ డిఎస్పీ రమణ కుమార్, ఎస్సీ, ఎస్టీ సెల్ ఇన్స్పెక్టర్ దుర్గ ప్రసాద్, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ జగదీష్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పాండు రంగారావు, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎస్సై జనార్ధన్ రావు, సిబ్బంది పాల్గొన్నారు.







# రెవెన్యూ సమస్యలను పరిష్కరించిన మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

(షణ్ముఖ వెలుగు, కొనకనమిట్ల, సెప్టెంబర్ 1)

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అధ్యక్షతన సోమవారం మండల కేంద్రమైన కొనకనమెట్ల తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన రైతుల నుండి స్వయంగా అర్జీలు స్వీకరించి అప్పటికప్పుడే రెవిన్యూ అధికారులకు సూచనలు చేసి వాటిని పరిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ రైతులు న్యాయబద్ధమైన భూ సమస్యలు ఉంటే తక్షణమే రెవెన్యూ అధికారులు పరిష్కరిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో కనిగిరి ఆర్డిఓ కేశవర్ధన్‌రెడ్డి, కొనకనమిట్ల ఎమ్మార్వో సురేష్, మండల పార్టీ అధ్యక్షులు మూరబోయిన బాబురావు యాదవ్, గొట్లగట్టు సర్పంచ్ పెరికె సుఖదేవ్, మువ్వ కాటంరాజు, సొసైటీ ప్రెసిడెంట్లు సానికొమ్ము వెంకటేశ్వరరెడ్డి, కనకం నరసింహారావు, క్లస్టర్ ఇన్‌ఛార్జి కందుల కాశిరెడ్డి, ప్రధాన కార్యదర్శి భాషాపతి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు తాతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, వరికూటి రామిరెడ్డి, వీఆర్వోలు, సర్వేర్లు మిగతా రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం ప్రభుత్వం నుంచి వచ్చిన సబ్సిడీ వ్యవసాయ పిచికారి పంటల డ్రోన్‌ను ఆవిష్కరించారు.











On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com